REGD. NO. A. 40

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 13-5-60

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 20

భద్రాద్రి రామాలయానికి 2 లక్షల విరాళం: శ్రీ పొన్నలూరు రమణారెడ్డి మహదౌదార్యం

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా చెర్లోపాలెం వాస్తవ్యులు, ప్రముఖరైతు, చిత్రనిర్మాతలు పొన్నలూరు సోదరుల తండ్రి అయిన శ్రీ పొన్నలూరు రమణారెడ్డి గారు భద్రాద్రి రామాలయ నిధికి 2 లక్షల రూపాయల వాగ్దానాన్ని, మంత్రి శ్రీ చంద్రమౌళిగారి సమక్షంలో, 9తేది తిరుపతిలో చేశారు. ఇందులో ఒకలక్ష, పెంక్షల వ్యయంతో నిర్మాణమౌతున్న కళ్యాణమంటపమునకు ఖర్చుపెట్టబడుతుందని, దానికి వారి పేరు పెట్టబడుతుందని, మంటపంలో ఒకచోట వారి శిలావిగ్రహం నెలకొల్ప బడుతుందని; మరొక లక్ష నిర్దిష్ట నిధిగావుండి, ఏటా దానిమీదవచ్చు ఆదాయం కళ్యాణానికి, కళ్యాణమంటప మరమ్మత్తులకు ఖర్చుపెట్టబడుతుందని తెలుస్తున్నది. "భద్రగిరీశుని ఆలయ సముద్ధరణకు అఖండసేవజేసి పరమపావనులైన శ్రీ రమణా

—కొరవ 4-వ పేజీలో

ఏ. సి. రాజీనామా అనివార్యం?

రాజీనామా యివ్వకుంటే బర్తరఫ్‌చేయించుటకు సంసిద్ధత?

—o—

గవర్నరుకు, కాంగ్రెస్ అగ్ర నాయకులకు నివేదన

రికార్డు పంపమని శ్రీ నీలం సంజీవరెడ్డి ఆదేశం: రేపు హైదరాబాదులో శ్రీ గోపాలరెడ్డి సంప్రతింపులు

పార్లమెంటరీబోర్డు సభ్యుల ఎన్నికలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రతిపాదనకు విరుద్ధంగా, పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు చేసినపోటీ, వారి రాజీనామాను, అనివార్యం చేసినట్లుగా హైదరాబాదునుండి యీరోజు (13 తేది) వచ్చినవార్తలు తెల్పుతున్నవి. వారు యింకా రాజీనామా చేయలేదు. కాని చేయకతప్పదని భావిస్తున్నట్లున్నది. ముఖ్యమంత్రి మొదటిజాబుకు సుబ్బారెడ్డిగారు జవాబు వ్రాశారని; దానిపై ముఖ్యమంత్రి కొంత వివరణ కోరారని; దానికి సుబ్బారెడ్డిగారు జవాబివ్వవలసి వున్నదని అంటున్నారు.

సుబ్బారెడ్డిగారు హైదరాబాదు చేరగానే ముఖ్యమంత్రి టెలిఫోన్ పిలుపుపై మంత్రివర్గ యిష్టాగోష్టి సమావేశాన్ని ఏర్పాటుజేశారని, అందులో సుబ్బారెడ్డిగారి పోటీని గూర్చి చర్చించారని, వారిని బేషరతుగా క్షమాపణ చెప్పడమో – లేక రాజీనామా యివ్వడమో చేయమన్నారని, లేకపోతే తామే చర్యతీసుకోవలసి వస్తుందని హెచ్చరించారని పత్రికలలో వార్తలు వచ్చినవి. ముఖ్యమంత్రికి అప్రతిష్ఠ తేవడం తన వుద్దేశ్యం కాదని, వారు అట్లా భావిస్తే విచారం ప్రకటించుటకు తనకాక్షేపణలేదని శ్రీ సుబ్బారెడ్డిగారు జవాబుచెప్పారు. కాని పరిస్థితి యింకా తీవ్రమైందని, క్షమాపణ చెప్పుకునే అవకాశం గూడాలేకుండా చేయబడిందని, రాజీనామా యివ్వడంతప్ప మార్గాంతరంలేదని తాజా వార్తలవల్ల తెలుస్తున్నది. వారుగా రాజీనామా యివ్వకుంటే, వారిని మంత్రివర్గంనుండి తొలగించుటకు సిద్ధంగా వున్నందున మంత్రిత్వంకంటే వ్యక్తిత్వం, ఆత్మాభిమానం అధికమని భావించే సుబ్బారెడ్డిగారు కడకు రాజీనామా యివ్వగలరనే రాజధానిలో వూహించబడుతున్నది. రేపటిలోగా ఏదోఒకటి తేలవచ్చునంటున్నారు.

సుబ్బారెడ్డిగారి విషయమై ముఖ్యమంత్రి గవర్నరుకు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ మొరార్జీదేశాయ్ ప్రభృతులకు తెలియజేశారని; సంజీవరెడ్డిగారు యీ వ్యవహారానికి సంబంధించిన రికార్డంతా పంపవలసిందిగా కోరారని తెలుస్తున్నది. కాని సంజీవరెడ్డిగారు పరిశీలించకముందే, హైకమాండు ఒక నిర్ణయం తీసుకోకముందే సత్యనారాయణరాజుగారు యిప్పుడు శ్రీ సుబ్బారెడ్డిగారిచేత రాజీనామా చేయించాలని, లేకుంటే గవర్నరుచేత బర్తరఫ్ చేయించాలనే ప్రయత్నంలో వున్నట్లున్నది. ఈ విషయంలో పేరు సంజీవయ్యగారిదని, వ్యవహారం నడిపేదంతా శ్రీ సత్యనారాయణరాజుగారని అంటున్నారు.

ఈ విషయమై శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారు నెల్లూరులో వున్న కేంద్రమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారికి కూడా 12తేది టెలిఫోన్ చేశారని తెలుస్తున్నది. వారుఏమిమాట్లాడారో తెలియడంలేదుగాని, బహుశా రాజీనామా యివ్వవలసిందిగా సుబ్బారెడ్డిగారికి సలహా చెప్పమని సత్యనారాయణరాజుగారు శ్రీ గోపాలరెడ్డిని కోరివుండవచ్చునని వూహించబడుతున్నది.

—కొరవ 8-వ పేజీలో

కావలి ఉపఎన్నిక

—o—

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దశరథరామరెడ్డి నామినేషన్ దాఖలు జేశారు

తెన్నేటికి అభ్యర్థి దొరకలేదు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు 12 తేది శుభఘడియలలో నామినేషన్ దాఖలుచేశారు. వీరుగాక అంతకుముందు తిమ్మసముద్రానికి చెందిన రామానాయుడు (రాములు) గారు నామినేషన్ వేసివున్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి
శ్రీ రేబాల దశరథరామరెడ్డి

విశ్వనాధంగారి ప్రయత్నం

గత వారంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు శ్రీ కోట వెంకటరంగంగారితో కలిసి కావలికివచ్చి మకాంచేసి, కావలి పేట ర్లు వెంకటరంగానికి సుముఖులుకారని గ్రహించి వెళ్లిపోయారు.

తిరిగి విశ్వనాథంగారు 10 తేది రాత్రి వచ్చేశారు. 'నారీలోకం' పత్రిక సంపాదకురాలు, 1955 ఎన్నికలలో గుంటూరుజిల్లాలోని ఒక నియోజకవర్గంలో శాసనసభకు పోటీచేసి ఓడిపోయిన శ్రీమతి రంగమ్మ రెడ్డిగారిని ప్రజాపార్టీ అభ్యర్థిగా నిల్పుచుంచాలని విశ్వనాథంగారి అభిప్రాయంగా తెలిసింది. వింటు అభ్యర్థిగా నిల్లయినను ఆమె కోరిందనికూడా అన్నారు. ఈమె జన్మస్థానం కావలి. రిటైర్డు పబ్ లిక్ సర్వీసు కమీషన్ చిన్నపరెడ్డిగారి కుమార్తె. ఈమె అభ్యర్థిత్వాన్ని స్థానికంగా ఎవరిచేతనైనా ఒప్పించి వదలిపోవాలని విశ్వనాథంగారు ప్రయత్నిస్తున్నారు. కాని ఎవరూ దీనికి సుముఖులుగాదు. అసలు వారితో ఎవరూపోయి సంప్రతించడంలేదు. వచ్చినరాత్రి సమావేశం జరపాలనుకున్నారు; ఎవరూ రాలేదు. తిరిగి మరుసటిదినా సమావేశపరచాలని ప్రయత్నం బాగా ఫలించలేదు. తిరుగా ఉదయం 3 గంటలకున్నారు. ఎవరైనా కలుసుకున్నారో లేదో తెలియదు కాని తెలుస్తున్న దానిని బట్టి, చివరకు రంగమ్మ రెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని విశ్వనాథంగారు వదలుకున్నట్లేవుంది. వెంకటరంగంగారి ప్రతిష్ఠ అంతకుముందే పోయింది.

ప్రజాపార్టీ అభ్యర్థిఎవరు?

ప్రజాపార్టీ అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టాలో విశ్వనాథంగారికి యింకా తోచలేదు. వారు 12 తేది వుదయం కావలినుంచిపోయారు.

కిష్టపట్నంవాస్తవ్యులు శ్రీ కొమ్మి లక్ష్మి సుబ్బారాయుడుగారు నామినేషన్ వేస్తారని ఒక వదంతి. వీరిని ప్రజాపార్టీ అభ్యర్థిగా ఒప్పించాలని విశ్వనాథంగారి ప్రయత్నం. ఈయన తాము పెట్టగోగలమని చెప్పారట. కాని సుబ్బారాయుడుగారుగాని, మరొకరుగాని స్వతంత్రులుగా పోటీచేసినా, ప్రజాపార్టీ పేరు పెట్టుకోరని తెలుస్తున్నది. పార్టీఅభ్యర్థి లేకపోయినా యీ ఎన్నికలో ఆ పార్టీ మా ప్రతిష్ఠను కాపాడు

—కొరవ 8-వ పేజీలో

పెండ్లికట్నాలు రూ. 282 లు

[illegible] శ్రీ కోటాల సుందర రామిరెడ్డిగారి కుమారుడు [illegible] వెంకటరెడ్డికి, బుచ్చిరెడ్డిపాలెం వాస్తవ్యులు చెలవాడ చంద్రశేఖరరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి ఇందిరకు, 8 తేదీ బుచ్చిలో జరిగిన వివాహ సందర్భంలో, శ్రీ సుందరరామరెడ్డిగారు ఆయాచితంగా, అభిమానపూర్వకంగా రూ. 116 లు—

◆ ◆ ◆

తోటపల్లిగూడూరు శ్రీ జేమారెడ్డి వెంకురెడ్డిగారి పుత్రుడు చిరంజీవి రాధాకృష్ణారెడ్డి ఎం. ఏ., ఎల్.ఎల్. బి., కి; [illegible] వాస్తవ్యులు ఏనుగు నరసారెడ్డిగారి పుత్రిక సౌభాగ్యవతి మంజులకు 7 తేదీ నెల్లూరులో జరిగిన పెండ్లి సందర్భంలో వరుని పక్షంగా శ్రీ వెంకురెడ్డిగారు రూ. 58 లు—

◆ ◆ ◆

పాపిరెడ్డిపాలెం శ్రీ జేమారెడ్డి వెంకురెడ్డిగారి కుమార్తె ఆయుష్మతి శారదకు, శ్రీ దేవళ్ళ వేణుగోపాలరెడ్డి బి. ఏ., కి 7 తేదీ నెల్లూరులో జరిగిన వివాహాన్ని పురస్కరించుకొని, వధువుపక్షంగా రు. 58 లు—

◆ ◆ ◆

కోవూరు తాలూకా చెల్లాయపాలెం శ్రీ గ్రద్దలూరు శంకరయ్యగారి కుమార్తె సౌభాగ్యవతి వసంతకు; పురిణి గ్రామం, శ్రీ పురిణి వెంకటసుబ్బయ్యనాయుడు గారికుమారుడు చిరంజీవి శ్రీనివాసులుకు 12 తేదీ నెల్లూరుపురమందిరమున జరిగిన వివాహ సమయంలో వధూవరుల పక్షమున సాదరంగా రూ. 50 లు 'జమీన్ రైతు'కు విరాళమలిచ్చి సాయపడినందులకు కృతజ్ఞులము.

నూతన వధూవరులకు పరమేశ్వరుడు సర్వ శుభముల నొసగుగాక!

—సంపాదకుడు, జ. రై.

జమీన్ రైతు

శ్రీ శార్వరి, వైశాఖ బహుళ విదియ
13-5-1960 - శుక్రవారం

కనిగిరి నీటికఱవు

నెల్లూరుజిల్లా కనిగిరి పట్టణంలో నీటికఱవు తీవ్రంగా వున్నదనే వార్తలొస్తున్నవి. బావులలో నీరు ఎప్పుడో అడుగంటింది. టవునుకు ఆధారమైన చెరువులోగూడా నీరులేక, పాచిబట్టిన పసరునీటిని వడబోసి వాడుకొంటున్నారని తెలుస్తున్నది. ఈ తీవ్ర పరిస్థితిని ప్రభుత్వదృష్టికితెస్తూ, తక్షణం రెండు నీరుసరఫరా లారీలను పంపవలసిందని, యీ సమస్య శాశ్వత పరిష్కారానికి పాలేరు కుళాయిలస్కీము అమలు జరుపవలసిందని [illegible] హైదరాబాదుకు [illegible].

[illegible] కనిగిరి పౌరుల [illegible] యీ బాధలకు గురికాక తప్పదంటున్నారు. వేసవికాలం పాతాళంలో వున్న నీటిని చారెడు చారెడు [illegible] చెంబులతో చేర్చి [illegible] కనిగిరిపౌరుల దురవస్థజూస్తే హృదయం ద్రవిస్తుంది. రాత్రి పగలు అనక 24 గంటలూ కష్టపడితేగాని ఒక్కొక్క కుటుంబానికి గ్రుక్క తడవదు. ఒకటి రెండేళ్ళయితే ఓర్చుకోవచ్చు. కాని ఎల్లకాలం యీ విధంగా కాలం వెళ్లబుచ్చడం దుర్భరమౌతుంది.

కాబట్టి ప్రభుత్వం ఈ మంత్రుల కాంగ్రెస్ సందర్భం [illegible] తాత్కాలిక నివారణ [illegible] రెండు నీటిలారీలను సరఫరాచేసి [illegible] నీరు లేక ప్రాణాలుపోయే ప్రమాదాన్ని నివారించవలసిందిగా కోరుతున్నాము. అంతేగాక [illegible] పాలేటి స్కీమును యీ సంవత్సరమే మంజూరుచేసి, కనిగిరి నీటి కఱవును శాశ్వతంగా పరిష్కరించవలసిందిగా కోరుతున్నాము.

వార్తలు-వ్యాఖ్యలు

దురదృష్టకరం

సైబీరియాలోని స్వెర్డ్లోవ్స్క్ గగన వీధుల్లో తిరుగుతున్న అమెరికా విమానమును రష్యా కూల్చివేసిన సంఘటన, ప్రపంచంలో పెద్ద ఆందోళనకు గురయింది. ఈ విమానం గూఢచారి పనికి రష్యామీదకు వచ్చిందని రష్యాచేసిన ఆరోపణను, రష్యావారికి పట్టుబడిన విమానచోదకుడూ, అమెరికా ప్రభుత్వమూ అంగీకరించాయి కాబట్టి దానిపై తర్జనభర్జన అనవసరం. కాని అంతర్జాతీయ తగాదాల పరిష్కారానికి యీ నెల 16 తేదీ పారిస్‌లో జరుగనున్న శిఖరాగ్ర సమావేశం సమయంలో యీ సంఘటన జరగడం దురదృష్టకరమూ, విచారకరమైన విషయం. శిఖరాగ్ర సమావేశాన్ని చెడగొట్టడానికే అమెరికా ప్రయత్నిస్తున్నట్లు లోకం అనుమానించడానికి అవకాశం ఏర్పడినప్పటికీ, రష్యా సరిహద్దుల్ని అమెరికా విమానం అతిక్రమించడం యిదేమీ క్రొత్తవిషయంకాదు. క్రిందటి నెల తొమ్మిదో తారీఖునగూడ అమెరికా విమానం రష్యామీద ఎగిరింది. 1950 లగాయతు యిలాంటి సరిహద్దుల అతిక్రమణలు 15 సార్లు జరిగినవట. అయితే అమెరికా విమానాలు అప్పుడు తప్పించుకొని పోయినట్లు, యిప్పుడు దొరికింది కాబట్టి కూల్చివేశామని రష్యా అంటున్నది. ఈ దురదృష్టకర సంఘటనవల్ల అమెరికా ప్రతిష్ట దెబ్బతిన్నది. అమెరికా శాంతిప్రవచనాలను అవహేళన చెయ్యడానికి రష్యాకు అవకాశం దొరికింది. శిఖరాగ్ర సమావేశంలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ మహావీరుడుగా పాల్గొనడానికి సదవకాశం లభించింది. పశ్చిమరాజ్యాల పరిస్థితి ఇరకాటాన పడింది. కృశ్చేవ్ అన్నట్లు అమెరికావారు కొట్లో తలదూర్చారు కాబట్టి కోటిపోటు తినక తప్పదు.

కామన్‌వెల్తు సభ

లండనులో వారంరోజులంపైగా జరుగుతున్న కామన్‌వెల్తు ప్రధానులసభలో, దక్షిణాఫ్రికా జాత్యహంకార సమస్య, ప్రధాన చర్చనీయాంశంగాక తప్పిందికాదు. పదిసంవత్సరాల పూర్వమూ, యిప్పటికీ కామన్‌వెల్తు స్వరూప స్వభావాలలో పెద్ద మార్పులు వచ్చాయి. మొదట కామన్‌వెల్తులో బ్రిటిషువర్గానికే ఎక్కువ ప్రాతినిధ్యమూ, పలుకుబడివుండేవి. కాని యీనాడు తెల్లజాతుల, రంగుజాతుల సమ్మిళిత సమాఖ్యగా కామన్‌వెల్తు రూపొందింది. కామన్‌వెల్తు రాజ్యాలలో చాలవాటిలో రంగుజాతులు తెల్లజాతులు కలసి సహజీవనం చేస్తుండగా, ఒక్క దక్షిణాఫ్రికాలోనే జాత్యహంకారం పుర్రెన్నంగావడం వైపరీత్యమైన విషయం. అందువల్ల జాత్యహంకార సమస్య, ఈనాడు కామన్‌వెల్తు మనికికే సవాల్ చేస్తున్నది. జాత్యహంకార సమస్యమీద కామన్‌వెల్తు సభ ప్రతిష్టంభనకు గురైందని తెలుస్తున్నది. దక్షిణాఫ్రికా పాలకులు, యితర కామన్‌వెల్తు ప్రధానుల సలహాలను పాటిస్తారనే నమ్మకం కుదరడంలేదు. అలా పాటించకపోతే కామన్‌వెల్తునుండి దక్షిణాఫ్రికాను వెలివెయ్యాలనే అభిప్రాయం కొందరికున్నప్పటికీ, యిదికూడ పరిష్కారమార్గంకాదు. తమ తాతముత్తాతల ఆస్తిగా దక్షిణాఫ్రికాను తెల్లజాతులు పరిగణించకుండా, రంగుజాతులతో సహజీవనం చేయగల హృదయ పరివర్తనం వారికి కలగడంగాని, లేదా దక్షిణాఫ్రికా ప్రభుత్వంమీద ఐక్యరాజ్యసమితి గట్టిచర్య తీసుకోవడమే యీ సమస్యకు పరిష్కారమార్గంగా కనపిస్తున్నది. కామన్‌వెల్తు రాజ్యాలవారే యీ సమస్యను వారంరోజుల పాటుగా పరిష్కరించడం కష్టం.

చైనా గూఢచారిదళం

భారతదేశంలో పెద్ద గూఢచారిదళం పనిచేస్తున్నట్లు యిటీవలనే వెల్లడైంది. ఇటీవల చైనా ప్రధానితో నెహ్రూజీ సంప్రదింపులు కొనసాగిస్తున్న సమయంలో, యిండియా వాదానికి సంబంధించిన వివరాలన్నీ చైనా ప్రధానివద్ద వుండడం శ్రీ నెహ్రూకు ఆశ్చర్యం కలిగించింది. అనుమానంమీద విచారణ జరిపించగా, విదేశాంగశాఖ ఉన్నతాధికారి ఒకరు, చైనాతో తగాదాలో యిండియా వాదమునకు సంబంధించిన సమాచారము, పత్రాలు దాటవేసినట్లు రుజువైంది. ఇంకా చాలముఖ్య పత్రాలుకూడా కనుపించడం లేదంటున్నారు. మనదేశంలో యిరుగు పొరుగువారికి కొంత ప్రదేశం కావాలంటూ, ఒక విదేశీ ప్రభుత్వం మన పొరుగు దేశాన్ని కోరవలసినదిగా చేస్తున్న ప్రయత్నాలకు సంబంధించి, మన రాయబారి పంపిన రహస్య నోట్ కనుపించడంలేదు. ఇట్లే యింకా చాల ముఖ్యమైన రహస్య కాగితాలు దొంగలింపబడివున్నవి. కేంద్ర సి. ఐ. డి. శాఖ దర్యాప్తు చేస్తున్నది. ఏమైతేనేమి మన దేశంలో పెద్ద గూఢచారి దళం పనిచేస్తున్నట్లు తేలిపోయింది. ఈ గూఢచారిదళం, యిటీవల చైనా—యిండియా సరిహద్దు తగాదా వచ్చినప్పటినుండి విజృంభించింది. కొందరు యువకులు, స్త్రీలు [illegible] గూఢచారిదళంలో వున్నారట. మన దేశంలో చైనా గూఢచారి దళం పనిచేయడమూ, వారు మన ప్రభుత్వ రహస్య పత్రాలను దొంగిలించడం, యీ గూఢచారిదళంలో మన ప్రభుత్వ ఉన్నతోద్యోగులు కొందరు నియుక్తులైయుండడం, మనదేశ భద్రతకు ప్రమాదకరమైన విషయం. ప్రభుత్వం యీ విషయంలో తీవ్రచర్యజరపడం ఆవశ్యకరం.

మోతీలాల్ నెహ్రూ శతవార్షిక జయంతి

1961 మే నెల 6వ తేదీన పండిత మోతీలాల్ నెహ్రూ శతవార్షిక జయంతి జరపడానికి గొప్పప్రయత్నం జరుగుతుండడం సంతోషించదగిన విషయం. ఈ విషయంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, పండిత పంత్ ప్రభృతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. డాక్టరు రాధాకృష్ణన్ అధ్యక్షులుగా, పండిత పంత్ ఉపాధ్యక్షులుగా, మోతీలాల్ నెహ్రూ జాతీయ శతవార్షిక జయంతి స్మారక కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంలో పండిత మోతీలాల్ నెహ్రూ కంచు విగ్రహాన్ని పార్లమెంటు భవనంముందు ప్రతిష్ఠాపన చేయాలని డాక్టర్ రాజేంద్రప్రసాద్ చేసిన సూచన సముచితంగా వుంది. ఆ సందర్భంలోనే ఆయన జీవిత చరిత్రను, ఉపన్యాసాల సంపుటిని ప్రచురించాలనే ప్రయత్నంగూడ హర్షించదగిన విషయమే. భారతరత్న మహాపురుషుడయిన జవహర్‌లాల్ నెహ్రూకు కన్నతండ్రి, ధన్యజీవి మోతీలాల్ నెహ్రూ. శ్రీ మోతీలాల్ మహాజాతీయోద్యమ నాయకులలో, మహాపురుషులలో ఒకరు. దేశభక్తుడుగా ఆయన కాంగ్రెసుకు దేశానికి చేసిన సేవ అపారము. గాంధీమహాత్మునితో అభిప్రాయభేదంవల్ల మోతీలాల్ నెహ్రూ విభేదించుచుండినప్పటికీ, మాతృదేశ విముక్తి సాధనలో వారిరువురు సహచరులుగానే కృషి చేశారు. వారు [illegible] అతివాది కారు, అంతకంటె అదర్శవాదికారు. కాని వారి భావాలు కొన్ని ఈనాడు అనుసరణీయాలే. నేడు దేశంలో విస్తృతమౌతున్న రాజ్యాంగ [illegible] వారి ఆనాటి ప్రబోధాలు ఉపయోగకరమైనవే. అందుకు వారి శతవార్షిక జయంతి దోహదకారి కాగలదని ఆశిస్తాం.

మీ భవిష్యత్తునుగురించి నిర్ణయించుకొనుటకు ఇదే మంచితరుణం!

ఓవర్సీర్-డ్రాఫ్ట్స్‌మెన్ కోర్సునకు

**** తగు శిక్షణ యివ్వబడును ****

S. S. L. C. పరీక్ష వ్రాసినవారు (కొద్దిమార్కులతో తప్పినవారును) చేర్చుకొనబడుదురు. ప్రతిసంవత్సరము జరుగు ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వ ఇంజనీరింగ్, (హైయర్ అండ్ లోయర్) పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. ఉద్యోగస్తుల కనుకూలముగా తరగతులు ఏర్పాటు చేయబడును.

ప్రాస్పెక్టసు 0—50 నయాపైసలు రుసుము చెల్లించిన పొందగలరు.

ది మోడరన్ ఇంజనీరింగ్ అండ్ ట్యుటోరియల్
ఇన్‌స్టిట్యూట్ - పొగతోట, నెల్లూరు



ఇన్నిప్రాంతీయ, అంతర్జాతీయ జాడ్యాలుగల ప్రపంచాన్ని ఏకప్రభుత్వంక్రిందకుతేవడం సాధ్యమా?

ఈ వారం (గతించినవారం) అంతా లోకంనిండా గడబిడతో సరిపోయింది. టర్కీలో అల్లరి, పోలండ్‌లో రచ్చ, కొరియాలో గందరగోళం, పారాగ్వేలో దండయాత్ర, నేపాళంలో సరిహద్దు రభస — మనకూ చైనావాళ్ళగల గొడవ సరేసరి.

ఇందువల్ల మనం ఎటువంటి ప్రపంచంలో వున్నామో స్పష్టమవుతున్నది. దేశానికొక జాడ్యం వున్నది, గమనించండి. టర్కీ పూర్వం సుల్తాన్‌శాహీలోవుండి కుళ్ళింది. దానిని పరిశుద్ధంజేసి కీ. శే. ముస్తఫా కెమల్ పాషా లోకాన్ని గట్టిగా ఎదిరించి నిర్భి అత్మ సంస్కారాన్ని పొందించాడు. కాని ఆయన డిక్టేటరీ చెలాయించి దేశాన్ని బాగు చేశాడు. పిదప తన హయాంలోనే పాలకపక్షం, ఎదటిపక్షం అనేసంస్థలను నిర్మించి డెమాక్రసీని అనగా ప్రజాస్వామిక రాజ్యాన్ని టర్కీలో ఆరంభించి పోదామని ఆయన సంకల్పించెను; తదనుసారంగా అప్పటి శాసన సభలోని కొందరిని ఏరి ఎదటి పక్షంగా జేసి కూర్చుండబెట్టాడు. వెంటనే శాసనసభలో తన్నులాట ఆరంభమైనది; అంతట డెమాక్రసీ తాత్కాలంగా విరమించబడినది. కెమల్ పాషా మరణానంతరం రెండు పార్టీలు గల ప్రజారాజ్యం టర్కీలో ఏదోవిధాన ఏర్పడింది; నడచింది. మళ్ళీ కథ అడ్డం తిరిగినట్లున్నది. శాసన సభలోనుంచి కొందరిని వెళ్ళగొట్టినందుకని పెద్ద అల్లరిజరిగింది. సైనిక శాసనం అమలు జరిగేవంతు పరిస్థితి వచ్చింది.

ఇక పోలండ్‌లో సంగతిచూదాం. ఏను క్రిస్తు విష్ణుమైన క్రాస్ ఒక ప్రదేశంలో వుండగా దానిని ఆక్కడనుంచి తీసివేసినందుకు ఒక పట్నవాసంలో గొప్ప గగ్గోలు పుట్టింది. పోలీసులకు, జనానికీ సంఘర్షణ విపరీతంగా జరిగింది. సంగతేమిటని పరిశీలించబోయిన విదేశీ పత్రికల ఫోటోగ్రాఫర్లను పోలీసులు స్వాధీనంజేసుకుని, వాటిఖరీదు నిశేఖరులకిచ్చి, ఆ స్థానంనుంచి వారిని తరలించిరి. ఈ దేశంలో రాజ్యం రష్యా నమూనా ననుసరించివున్నా ఇటీవల కొంత పట్టు సడలింది. ఐనప్పటికీ, దేశంలో అల్లరి పైకి పొక్కరాదని వారిమతం. కానీ అల్లరి అణచడం ఈ నమూనా దేశాలకు అలవాటు; ఇందులో ఎంతమంది నిర్దోషులు బలిఅయిపోతున్నారో! ప్రపంచంలో ప్రస్తుతం వర్తిల్లే ఈ నమూనా దేశాలకు ఇదొక పెద్ద సమస్య. అల్లరిద్వారా కాక అన్య మార్గాల సమస్యలు పరిష్కారం కావడానికి సాధ్యం కావడంలేదా? అన్యమార్గం లేక అల్లరి జరిగినప్పుడు దానిని అణచివేస్తే, సమస్య మరింత ప్రకారంగా పెరుగుతున్నది. అందువల్ల ఎప్పటికప్పుడు "స్వతంత్ర", "ప్రజాస్వామ్య", "మరిపెద్ద", ఇతర మైన [illegible] జరుగుతూనే వుంటాయి. ఇదంతా ఈ దేశాలను బంధించే శృంఖలాలకి సవాలు. ఎంతకాలం ఈ [illegible] పరిస్థితి కొనసాగుతుంది.

కొరియాలో (అనగా ద. కొరియాలో — ఉ. కొరియా కమ్యూనిస్టు రాజ్యం.) అమెరికా నమూనా ననుసరించి నడుస్తున్నదనబడేటటువంటి రాజ్యంసాగింది. కమ్యూనిస్టుల నెదిరించి గట్టిగా మాట్లాడేవాడెవడైనా అమెరికన్లకు నచ్చుతాడు. ఆ క్రమానుసారం చైనాలో చియాంగ్-కై-షేక్ పొందినట్లే, ద. కొరియాలో సింగ్మన్ రీ అమెరికా అశ్రయాన్ని, అండను పొందినాడు. చైనాలోకి అమెరికన్లు పంపిన సాయం కమ్యూనిస్టులకు చెందినది; చివరకు రాజ్యమే వారిపరమైనది. ద. కొరియాలో సింగ్మన్ రీ రాజ్యం అత్యాచారమైనది. తనకు ఎదిరించిన వారిని హింసించడంలో రష్యానమూనా రాజ్యాలనే సింగ్మన్ రీ అనుసరించాడు. ఒక నమూనా వద్ద సాయంపొందాడు; ఇంకొక నమూనా ననుసరించి ప్రవర్తించినాడు. ఫలితం: కాకిగోల.

పారాగ్వే ద. అమెరికాలోని ఒక దేశం. అర్జెంటైనా దీనికి సరిహద్దుగలదు. సరిహద్దు అవలనుంచి తిరుగుబాటుదారులు లోనికి ప్రవేశిస్తున్నారట. పారాగ్వే 'నియంత'ను కూలద్రోయడం వారి కార్యక్రమమట. రమారమి సంవత్సరం పొడుగునా ఇటువంటి వ్యవహారం ద. అమెరికా ప్రాంతపు దేశాలలో జరుగుతూనేవుంటుంది. ఏ ప్రభుత్వం ఎక్కడా స్థిరంగావుండదు. మెక్సికో కొంతనయం. ఈ ప్రాంతంలో రష్యా ఈమధ్యనే 'ప్రవేశించింది.' క్యూబాలో జరిగిన అమెరికా వ్యతిరేక ప్రదర్శనాన్ని చక్కగా రష్యా వినియోగించుకున్నది. (అమెరికా అనగా లోకోద్ధారకులదేశం. అందులోని దక్షిణాది ప్రాంతంలో కొన్ని సమస్యలున్నవి. అవి ఆ దేశపు అంతరంగిక సమస్యలు. ఆ దేశానికి దక్షిణాన అనేక దేశాలున్నవి. ఆ ప్రాంతాన్ని ద. అమెరికా అంటారు. లాటిన్ అమెరికా అని కూడా అంటారు.)

నేపాళంలో చైనా ప్రధాని తన శక్తియుక్తులన్నిటినీ ఉపయోగించి, ఆ దేశాన్ని తన రాజ్యపు పరివారంలోకి చల్లగా లాగివేసే యత్నంచేస్తున్నారు. రష్యా జపాను పట్ల ప్రదర్శించే దౌర్జన్యం చైనా నేపాళంపట్ల ప్రదర్శిస్తున్నది. ఇండియాను దారికి తేవాలంటే దాని సరిహద్దున పరిస్థితిని చక్కబరచవలెనని చైనా తలంపు! ఇరుగుపొరుగు రాజ్యాల మైత్రికి ఇదొక నిదర్శనం!

ఇటువంటి ప్రపంచాన్ని మరిప్పుడే చేసే మార్గం? సిద్ధాంతాలను ప్రవచించి పొందే లాభమేమిటి?

ఇన్ని ప్రాంతీయ, అంతర్జాతీయ జాడ్యాలుగల ప్రపంచాన్ని ఏకప్రభుత్వం క్రిందకు తేవడం సాధ్యమా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. కాలజ్ఞానులైనవారు ప్రపంచ ప్రభుత్వం రాకతప్పదంటున్నారు.

నిజమాలోచిస్తే, ఈ ప్రపంచానికి దారి తెన్నూ లేనికారణంచేతనే ఇన్ని జాడ్యాలు ఉత్పన్నమవుతున్నవి.

ప్రస్తుతం ద. ఆఫ్రికాలో జరిగే అన్యాయాల వంటివాటిని ప్రపంచ ప్రభుత్వం గాక మరొకసంస్థ చక్కచేయలేదు. నిరాయుధీకరణ సక్రమంగా కావాలంటే ప్రపంచ ప్రభుత్వం అవసరం.

ఐతే ఇది ఒక నాటితో జరిగే పని కాదు. ఓపికతో బుద్ధిమంతులైనవారు ప్రయత్నం చేస్తే కార్య సాఫల్యం అవుతుంది.

దీనినేమంటారు?

తన విధానాలను-అంటే కాంగ్రెస్ విధానాలను- బహిరంగంగా విమర్శించేవారు సంస్థనుండి బయటకు నడువవచ్చుని ప్రధాని నెహ్రూ పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో నిర్మొగమాటంగాచెప్తూ, శ్రీరాంసుభాగ్‌సింగ్ శ్రీ త్యాగిగార్ల పేర్లు వుదహరిస్తూ హెచ్చరించారు. ఇందులో శ్రీరాం సుభాగ్‌సింగ్, కృష్ణమీనన్ మీద జరుగుతున్న వాగ్యుద్ధానికి నాయకుడుగా చెప్పదగినవారు. ప్రధాని ఈవిధంగా హెచ్చరించిన కొన్నిగంటలకేకాబోలు మంత్రులు ఎంత వ్యతిరేక ప్రచారం జేసినా, రాంసుభాగ్‌సింగును కార్యదర్శిగా ఎన్నుకున్నది కాంగ్రెస్‌పార్టీ. ఇతని కొచ్చినన్ని ఓట్లు పోటీచేసిన యితరులకెవ్వరికీ రాలేదు.

రాజకీయ పరిభాషలో రాంసుభాగ్‌సింగ్ ఎన్నికనేమంటారో వేరే చెప్పనవసరంలేదు.

ఇతర జిల్లాలు

విప్లవ సింహం శ్రీ అల్లూరు సీతారామరాజు: కృష్ణంరాజుపేటలో స్మారకమందిరం

భారత స్వాతంత్ర్యోద్యమం ప్రారంభదినాలలోనే, విదేశీ ప్రభుత్వాన్ని ఎదుర్కొని మన్య ప్రజలకు అండగానిలచి, మాతృదేశ విముక్తికై వీరోచిత పోరాటాలు జరిపి, తెల్లదొరలకు సింహస్వప్నంగా వుండి, ప్రజా పోరాటాలలోనే తన ప్రాణాన్ని త్యాగం చేసిన తెలుగువీరుడు అమరజీవి అల్లూరి సీతారామరాజు స్మారకమందిరం నెలకొల్పడానికి కృషి జరుగుతుండడం సంతోషకరం. వారి భౌతిక దేహం దహనంచేయబడిన కృష్ణదేవిపేటలోనే యీ స్మారక మందిరం నెలకొల్పబడనున్నది. ఈ అమరజీవి స్మారకోత్సవంకూడ ఈ నెల 12—15 తేదీల మధ్య జరుగనుంది. స్మారకమందిర నిర్మాణానికి భూవిరాళము లను కోరుతూ, అల్లూరి సీతారామరాజు స్మారకకమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ కృషికి ఆంధ్రదేశం నాలుగు చెరగులనుండి సహాయం అందగలదనటంలో ఎట్టి సందేహంలేదు.

ఏలూరు కమ్యూనిస్టు కౌన్సిలర్లకు 4 నెలలు శిక్ష

గత అక్టోబరులో జరిగిన పురపాలకసంఘ ఎన్నికల సందర్భంలో, కాంగ్రెసు అభ్యర్థుల తరఫున తీవ్రంగా ప్రచారంచేసిన శ్రీ సీటి పల్లి సూర్యరాజు, రాయు రామాయమ్మలపై దౌర్జన్యం జరిపారనే ఆరోపణపై కమ్యూనిస్టు కౌన్సిలర్లు శ్రీయుతులు పూడి అప్పలస్వామి, కుంచె అప్పారావు, గుంటురెడ్డి రంగారావులకు, ఆ పార్టీ అభిమానులైన శ్రీయుతులు [illegible] [illegible] ఏలూరు [illegible] మేజిస్ట్రేట్ తీర్పుచెప్పారు.

విజయవాడ దుర్వినియోగం

[illegible]

మునిసిపాలిటీ హెల్తుఆఫీసరుగా పనిచేసి, ప్రస్తుతం బందరులో హెల్తుఆఫీసరుగా వుంటున్న శ్రీ వి. వి. రామమోహనరావు, మునిసిపల్ లారీలకు టాక్సు క్రింద ఆ లారీ యజమానులు చెక్కుద్వారా చెల్లించినసొమ్ము రూ. 1800 లను, ట్రెజరీలో చెల్లించకుండా, తన స్వంతానికి వాడుకున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని పోలీసుఅధికారులు స్పెషల్ ఆఫీసరు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై దర్యాప్తు జరుగుతున్నది.

ఉప ముఖ్యమంత్రి షష్టిపూర్తి

ఈ నెల 31 తేది ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి గారి షష్టిపూర్తి ఉత్సవాలను ఘనంగా జరపాలని విజయవాడ పౌరులు నిశ్చయించారు. ఈ ఉత్సవానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతవహిస్తారు.

—గౌరవ విలేకరి

అశోకా ఆమ్లా రత్నత్రయము...

అశోకా ఆమ్లాహెయిర్ ఆయిల్ - అశోకా ఆమ్లాపొమేడ్ - అశోకా ఆమ్లావ్రిలియంటైన్-చల్లని కేశములకు - చల్లని గుణములను సాటిలేని ప్రఖ్యాతి గాంచినవి.



కాజా కెమికల్స్... మద్రాసు 7.

[illegible]

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

అమెరికా కాన్సల్ జనరల్

శ్రీ ప్రత్తి సుబ్బారావు భారత — అమెరికా మిత్రమండలి ఆధ్వర్యాన 4 తేదీ పురమందిరంలో జరిగిన సభలో, మద్రాసులో అమెరికా కాన్సల్ జనరల్ గా వుంటున్న శ్రీ థామస్ డబ్ల్యు సైమన్స్ దినదినాభివృద్ధి నందుతున్న భారత అమెరికా మైత్రిత్వాన్ని గూర్చి ప్రసంగించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఇటీవల అమెరికాలో పర్యటించి వచ్చిన శ్రీ ఈశ్వరవాక వేణుగోపాల రెడ్డిగారు తన అనుభవాలను వివరించారు. శ్రీ సి. రామకృష్ణ వందన సమర్పణంతో, విశాఖపట్నం 11 రోజుల పర్యటన చిత్రప్రదర్శనంతో కార్యక్రమం ముగిసింది.

ఆ రాత్రి శ్రీ సైమన్స్ గౌరవార్థం ఏర్పాటుచేయబడిన లో టరీక్లబ్ డిన్నరు సమావేశంలో అమెరికా వెనుకబడిన దేశాలకు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని గూర్చి చక్కగా మాట్లాడారు. కాన్సల్ జనరల్ వుద్యోగ బాధ్యతలను వివరించారు. సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. డాక్టర్ కె. ప్రకాశరావుగారు అధ్యక్షతవహించగా, డాక్టరు పి. సి. రెడ్డిగారు వందనాలర్పించారు.

ఆనాటి సాయంకాలం శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు తన సౌధంలో సైమన్సుకు తేనీటివిందు చేశారు.

కొంతారావు ప్రకటన

గతవారం మా విమర్శపై శ్రీ యన్. కాంతారావు యిలా వ్రాస్తున్నారు:—

"గతవారం 'జమీన్ రైతు' పత్రికలో నన్ను గురించి వ్రాసిన యదార్థం కాదు. అసలు జరిగిన విషయాన్ని తెలుపుతున్నాను.

"నెల్లూరులో కుస్తీలపోటీలు ప్రారంభించక పూర్వమే, కంట్రాక్టరును కలసికొని, యీ కుస్తీ పోటీలలో నాకుగూడ అవకాశమివ్వమని కోరగా, కంపెనీ కుస్తీలు కాబట్టి సాధ్యంకాదన్నారు. ఫ్రీస్టైలు కుస్తీపోటీలని ప్రజలను మోసంచేయుటను నేను సహించలేక, నాకు యీ కుస్తీ పోటీలలో అవకాశం కల్పించేటట్లు చేయమని, కరపత్రంద్వారా నెల్లూరు ప్రజలకు విజ్ఞప్తి చేశాను. అంతట 4—5—60 తేది జరిగిన కుస్తీల ప్రదర్శనలో నా మీద బహిరంగంగా సవాల్ చేయబడింది. ఆ రోజు ఉదయమే నేను కాంట్రాక్టరు వద్దకు నా తరఫు మనిషినిపంపి నా సవాల్ ను అంగీకరిస్తారా అని అడుగగా అలాంటిదేమీ వుండదని చెప్పిపంపినారు. అందువల్లనేను 4 తేదీ ప్రదర్శనకు వెళ్లలేదు. నా పరోక్షంలో జరిగిన యీ సవాల్ విషయాన్ని తెలుసుకొనడానికి 5-5-60 తేది ఉదయం నేను మాట్లాడదలంచుకొని, కుస్తీల పోటీల కంట్రాక్టరు బసచేసివున్న అజంతా హోటలుకు వెళ్లి, అక్కడ కంట్రాక్టరును, సైతం మల్లను కలుసుకొని, 4 తేది వారు చేసిన సవాల్ ను అంగీకరిస్తున్నానని వారికి చెప్పాను. కాని నా కా తేదీ కుస్తీ పోటీ జరుగకుండా చేయుటకు వారు అనవసర షరతులు విధించారు. ఇంతలో టౌన్ పోలీస్ తో కల్పించుకొని యిప్పటికే జరిగిపోయింది చాలు, జరిగిపోయిందని, యీ సవాల్ కుస్తీల ప్రసక్తి మానుకోవలసినదిగా నన్ను కోరారు. కాని నాకు ఏ విధంగానైనా పోట్లాడే అవకాశం కావాలని మరలా వారిని కోరాను. వారు ఆలోచించి చెప్తామని చెప్పారు. ఇదీ జరిగిన విషయం."

◆ ◆ ◆

ఇదంతా అంతరంగికంగా జరిగిన విషయం. కాంతారావుగారు తాను ప్రకటించిన కరపత్రములో తన సవాలును వారు స్వీకరించలేదని వుదహరించలేదు. తర్వాత అవస్తాదులు బహిరంగంగా సవాలును స్వీకరించినతర్వాత జరిగిన విషయాన్ని గూడా వారు బహిరంగపరచలేదు. ఈ కారణాలతో మేమేగాదు, యితరులు కొంతమందిగూడా అపోహ పడుటకు అవకాశం కలిగింది. అంతేగాని కాంతారావుకుఅప్రతిష్ఠ చేకూర్చాలనిగాని, నెల్లూరుకు అగౌరవం తేవాలనిగాని మా వుద్దేశ్యంగాదు. గోదలు మగబిడ్డనుకంటానంటే వద్దనే పాపిష్టి ఆత్మ వుంటుందా? కాంతారావుగారు నెల్లూరుకు ఖ్యాతి తెస్తామంటే అడ్డుపడేవారుంటారా? ఆనందపడనివారుంటారా? కాంతారావుగారు సవాలును స్వీకరించలేదనే మా విమర్శ వుద్దేశ్యం, దానివల్ల నెల్లూరంటే చులకనైన అభిప్రాయం ఏర్పడుతుందనేకే గాని దురుద్దేశ్యమేమీ లేదు. యిప్పుడు జరిగినదంతా తెలిసింది కాబట్టి యిక అపోహకు అవకాశం లేదు.



ప్రముఖ రంగస్థల నటుడు స్వర్గీయ కాశీచెంచు సుబ్రహ్మణ్యం

వీరి చిత్రపటం 3 తేదీ నెల్లూరు పురమందిరంలో ఆవిష్కరింపబడింది.

302 బ్రాంది బుడ్లు పట్టుబడినవి

నెల్లూరు శ్రీనివాస అగ్రహారంలోని రామిశెట్టి రాఘవయ్య యింటిలో కాపుగ కట్టబడిన ఒకభాగంలో షుమారు 5 వేల రూపాయలు ఖరీదుచేసే 302 బ్రాంది, విస్కీ సీసాలను; 8 తేదీ మధ్యాహ్నం టవున్ సర్కిల్ శ్రీ శ్రీనివాసులుగారి ఆధ్వర్యంలో సంతపేట యస్. ఐ. పాల్ ప్రభృతులు పట్టుకున్నారు. ఈ సందర్భంలో ఇంటి యజమాని రామిశెట్టి రాఘవయ్య, యం. జయరాం, వంకేటి ఆదికేశవులు, అద్దూరి సంజీవి, యానాటి కృష్ణస్వామిలను అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

క్రొత్తగా 3 హైస్కూళ్లు: 9 మిడిలిస్కూళ్లు

10 తేదీ శ్రీ వెంకురామానాయుడు గారి అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్తు సమావేశంలో క్రొత్తగా నిడిగుంటపాళెం, యల్లాయపాళెం, వరికుంటపాడులలో హైస్కూళ్లు; కోవూరు, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అనంతసాగరం, కాటంపాడు, వావిళ్ల, సంగం, దుత్తలూరు, బట్టేపాడు గ్రామాలలో మిడిలిస్కూళ్లు నెలకొల్పుటకు తీర్మానించబడింది.

మిగతా తీర్మానాల వివరం మరువారం.

లక్ష్మీకాంతం నిధి

కలెక్టరు కారు ప్రమాదంలో దుర్మరణం పాలైన గుమాస్తా లక్ష్మీకాంతం కుటుంబం సహాయార్థం రిక్రియేషన్ క్లబ్ శ్రీ ఎస్. వి. నరసింహారావుగారు మనియార్డరు ద్వారా రూ. 20/- పంపినట్లు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు తెల్పుతున్నారు.

దిక్కులేని భార్య, అనాథలైన ఏడుగురు బిడ్డలుగల లక్ష్మీకాంతం కుటుంబానికి అందరూ - ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు - తోచిన సహాయం చేయడం ధర్మం.

ఏ. ఐ. సి. సి. సభ్యత్వం

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి తనయ, కంభంపల్లె శ్రీ టి. యస్. రఘునాథరెడ్డిగారి సతీమణి, సత్యాగ్రహి శ్రీమతి అనసూయాదేవిగారిని ఏ. ఐ. సి. సి. సభ్యురాలుగా నామినేట్ చేశారు - అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి. ఇది సముచితమైన నియామకం.

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు	పుట్టి	385— 0—0
క్రొత్తవి	,,	350— 0—0

మంత్రులు డా. గోపాలరెడ్డి, శ్రీ ఏ.సి.

—0—

నెల్లూరు, అల్లూరు, వావిళ్లలో వివిధ కార్యక్రమాలు

మున్సిపల్ ఉద్యోగుల తృతీయ వార్షికోత్సవం

నెల 8 తేది ప్రత్తివారిసత్రంలో, నెల్లూరు మున్సిపల్ ఉద్యోగుల తృతీయ క్రీడల, సాంఘికోత్సవమునకు పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మంత్రి పదవికంటే ఛైర్మన్ పదవి హాయిగా వుండినదని చెప్పారు. మున్సిపల్ కార్యాలయోద్యోగులు రేట్ పేయర్లను గౌరవ భావంతో చూడాలని సలహా యిచ్చారు. ఇటీవల కౌన్సిల్ లో జరిగిన అల్లరులకు విచారం ప్రకటిస్తూ, రచ్చలూ రానివ్వ కుండా సామరస్యంగావుంటూ, నెల్లూరుపట్టణ గౌరవాన్ని కాపాడమని విజ్ఞప్తిచేశారు.

నాటి సభా కార్యానికి పార్లమెంటుసభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షత వహించారు. ఛైర్మన్ శ్రీ మహబూబ్ ఖాన్ మాట్లాడారు.

ఆటలపోటీలో విజయులకు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి బహుమతులు పంచారు.

వాణీమహల్ ప్రవేశోత్సవం

7 తేది ఉదయం నెల్లూరు హరిహర పేటలో నిర్మించిన 'వాణీమహల్' చలనచిత్ర ప్రదర్శనశాలను మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రొప్రయిటరు శ్రీ పొన్నలూరు వసంతకుమారరెడ్డి వందనసమర్పణం చేశారు.

వాణీమహల్ లో పైగాగతి ఏర్ కండిషన్ చేయబడింది. నెల్లూరులో ఏర్ కండిషన్ చేయబడిన సినిమాహాలు యిదొక్కటే.

వావిళ్ల గ్రంథాలయ భవన ప్రవేశోత్సవం

6 తేది సాయంత్రం, కోవూరు తాలూకా వావిళ్ల గ్రామంలో శ్రీమతి పుచ్చలపల్లి సుబ్బమ్మ నిర్మించి యిచ్చిన గ్రంథాలయ భవనమునకు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రవేశోత్సవం జరిపారు. గ్రంథాలయభవనంలో శ్రీమతి పుచ్చలపల్లి సుబ్బమ్మ చిత్రపటమును పరిషత్ వైస్-ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఆవిష్కరించి, నాటి సభకు అధ్యక్షతవహించారు. శ్రీ సుబ్బారెడ్డిగారికి వావిళ్ళ గ్రామస్తులు ఘనస్వాగతమిచ్చారు. శ్రీ సిద్దారెడ్డి కోదండరామరెడ్డి, పంచాయతీ వారు శ్రీ సుబ్బారెడ్డిగారికి స్వాగతాభినందన వినతి పత్రములు సమర్పిస్తూ, వావిళ్ళలో మిడిల్ స్కూల్ నెలకొల్పాలనీ, ఆ గ్రామానికి విద్యుత్ సరఫరా చేయించాలనికోరారు.

అల్లూరు హయ్యర్ సెకండరీ బ్లాకుకు ప్రారంభోత్సవం

9 తేది సాయంత్రం అల్లూరు రామకృష్ణ హయ్యర్ సెకండరీ స్కూలులో క్రొత్తగా నిర్మించబడిన హయ్యర్ సెకండరీ బ్లాకుకు మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. నాటిసభకు డాక్టర్ బెజవాడ సుందరరామరెడ్డి అధ్యక్షత వహించారు.

అల్లూరు ఆస్పత్రి శస్త్రచికిత్సా మందిర ప్రారంభోత్సవం

9 తేది రాత్రి అల్లూరు ఆస్పత్రిలో నిర్మింపబడిన శస్త్ర చికిత్సామందిరమునకు కేంద్ర రెవిన్యూ శాఖ ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షత వహించారు.

సోమశిల దినోత్సవం

శ్రీ ఆనం సంజీవరెడ్డి విజ్ఞప్తి

ఈ నెల 15 తేది 'సోమశిల దినోత్సవం' జరిపి, రాష్ట్రమంత్రులకు, ప్లానింగ్ కమిషన్ కు, సోమశిల ప్రాజెక్టును తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చి, ప్రారంభించ చేయవలసినదిగా తీర్మానములు గావించి, పంపవలసినదిగా, నెల్లూరు, కోవూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, రాపూరు, గూడూరు, వెంకటగిరి,సూళ్లూరుపేట తా॥లోని పంచాయతీ అధ్యక్షులను, మండల కాంగ్రెసు సంఘాల అధ్యక్షులను కోరుతూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి ఒక ప్రకటన చేశారు.

సోమశిల ప్రాజెక్టువల్ల లాభపడే తాలూకాలలోని అన్ని గ్రామాల పంచాయతీలు, మండల కాంగ్రెసు సంఘాలు శ్రీ సంజీవరెడ్డిగారితో సహకరించి "సోమశిల దినోత్సవము" జయప్రదం చేయాలని కోరుచున్నాము.

2 లక్షల విరాళం

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డి దంపతులకు" నెల్లూరు దేవాలయశాఖ అసిస్టెంటు కమీషనరు శ్రీ కె. గోపాలరావు గారు హృదయపూర్వక ప్రణామములు అర్పిస్తున్నారు. రమణారెడ్డిగారి మహదౌదార్యాన్ని, దానికి ప్రోత్సహించిన శ్రీ కె. గోపాలరావు, శ్రీ దేవిరెడ్డి కోదండరామరెడ్డి ప్రభృతులను మేము అభినందిస్తున్నాము.

ఒక్క వారంలో—

నాలుగు హత్యలు!

నెల్లూరులో ఒక నాయరు; కోవూరులో ఒక పండ్ల వ్యాపారి; కనుపూరు, కోలగట్లలో యిద్దరు స్త్రీలు

ఈ ఒక్క వారంలో నెల్లూరు జిల్లాలో నాలుగు హత్యలు జరిగినవి. ఇదివరకెన్నడూ యింతకొద్ది వ్యవధిలో యిన్నిహత్యలు జరుగలేదు.

నెల్లూరులో నాయరు హత్య

నెల్లూరు ఆచారివీధిలో, చిత్తూరు వెంకటశేషయ్య మిద్దెమీద అద్దెకుంటున్న కోమల విలాస్ సర్వర్ యస్. సుబ్రహ్మణ్య అయ్యర్, అదే యిటిలో మరొక గదిలో కాపురమున్న అచ్యుతనాయర్‌ను 9 తేది మధ్యాహ్నం 12–30 ప్రాంతంలో నాయర్ గదిలోనే హత్యచేసినట్లు తెలుస్తున్నది. హత్యకు గురియైన నాయర్ పెద్దపోస్టాఫీసువద్ద బంకు పెట్టుకొని జీవించేవాడట. అచ్యుతనాయర్ మెడమీద ఆరు కత్తిదెబ్బలుండినవని, అతని గది అంతా రక్తసిక్తమై వుండినదని, గోడలకు తగిలించిన క్యాలెండర్లకుగూడా రక్తంచిమ్మబడి వుండినదనికూడా తెలుస్తున్నది.

సుబ్రహ్మణ్యఅయ్యర్ అచ్యుతనాయర్‌ను హత్యచేసి, శవంమీద గుడ్డగప్పి, రక్తంతో తడిసిన తన ఒంటిగుడ్డలను ఆ గదిలోనే వదలివేసి, స్నానంచేసి, హాయిగా తనగదిలో నిద్రబోయి, సాయంకాలంలేచి 7–30 గంటలకు సంతపేట పోలిస్ స్టేషనుకుపోయి రిపోర్టుచేసి లొంగిపోయాడని తెలుస్తున్నది.

యీ అయ్యర్‌కు — నాయర్‌కు పాతవిరోధాలుండినవని, గత 24 తేది అయ్యర్‌ను నాయరు అతనిబ్బందం కొట్టారని అంటున్నారు. స్త్రీ సంబంధంగా యిరువురిమధ్య వైషమ్యాలుండినవని, అదే హత్యకు కారణమని మరొకవదంతి. పోలిస్ విచారణ సాగిస్తున్నది.

కోవూరులో హత్య

అదేరోజు (9 తేది) కోవూరు వడ్డెసుల స్వాము, పండ్లబుట్ట అమ్ముకుని జీవించే మాధవయ్యను మరొక పండ్లబుట్టవ్యాపారి చిన్ననారాయణ అనువతను కత్తితోపొడిచి హత్యచేశాడు. మాధవయ్యను వెంటనే నెల్లూరు పెద్దాస్పత్రికి చేర్చారుగాని, మరణవాఙ్మూలానంతరం, మాధవయ్య ప్రాణాలువిడిచాడు.

మాటపెట్టింపులో వచ్చినతగాదా పెద్దదై యీ హత్యకు దారితీసిందట. చిన్ననారాయణను కోవూరు పోలిస్ అరెస్టుచేసింది.

కనుపూరు స్త్రీ హత్య

నెల్లూరు తాలూకా కనుపూరులో 8 తేది రాత్రి నాగి చిన్నమ్మ అను 55 ఏండ్ల వయస్సుగల [illegible] గో [illegible] చేసి, శవాన్ని ఆమె నాలిమూండే [illegible] పోయారని తెలుస్తున్నది. ఆమె [illegible] యింటివద్ద [illegible] యీ హత్య జరిగినట. [illegible], హత్యకు కారణము [illegible] తెలియుటలేదు. [illegible] పోలిస్ విచారణ చేస్తున్నది. నెల్లూరు పోలిస్ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ [illegible] హత్యా [illegible] వచ్చారట.

కోలగట్ల స్త్రీ ఖూనీ

ఆత్మకూరు తాలూకా కోలగట్లలో 6 తేది సాయంత్రం 20 ఏండ్ల వయస్సుగల చీకటి చిట్టెమ్మను, దంతోలు రాఘవయ్య కత్తితో పొడిచి ఖూనీచేసినట్లు తెలుస్తున్నది.

కొంతకాలంగా చిట్టెమ్మతో రాఘవయ్య అక్రమ సంబంధంకలిగి వుంటుండినాడని; ఆమె భర్తతో మద్రాసులో కాపురము వుంటూ, కాన్పుకు కోలగట్లలోని తల్లిగారింటికి వచ్చివుండినదని; రాఘవయ్య ఆమెను శాశ్వతంగా కోలగట్లలోనే వుండిపోవలసిందిగా కోరాడని; అందుకు ఆమె నిరాకరించిందని; ఆ కోపంతో ఆమె 6 తేది సాయంకాలం కాలువనుండి నీరు తెస్తుండగా ఆమెను కత్తితో పొడిచి హత్యచేశాడని తెలుస్తున్నది.

రాఘవయ్య పరారీలో వున్నాడట. సంగం పోలిస్ విచారణ చేస్తున్నది.

కావలి ఉపఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

విశ్వనాథంగారు చెప్పారట. అందువల్ల కరకు ప్రజాపార్టీ అభ్యర్థి లేకుండాపోయినా ఆశ్చర్యంలేదు.

ఎందుకింత పట్టుదల?

కావలిలో ప్రజాపార్టీ అభ్యర్థిని నిలుపుటకు—ముందుకొచ్చే మనిషి దొరకకపోయినా—విశ్వనాథంగారు ఎందుకింత పట్టుదల చూపుతున్నారో తెలియదు. పూర్వం కావలి ప్రజాపార్టీ అభ్యర్థిని రావడం దీనికొక కారణం గావచ్చు. పిఠాపురం విజయం మరొక కారణం గావచ్చు. ఇవి రెండూగాక, ఇప్పటినుండే కాస్త సంచలనం కల్గించి, 1962 ఎన్నికలకు తయారై, అక్కడక్కడ నాలుగు స్థానాలు సంపాదించి, గౌరవప్రదమైన రాజీకి, తద్వారా తన మంత్రిత్వానికి అవకాశం కల్గించుకొనుటకే యీ ప్రయత్నమని రాజకీయజ్ఞుల వూహ. కాని, తనమంత్రిత్వం కొరకు అనడంకంటే, ఆంధ్ర రాజకీయాలలో తన వ్యక్తిత్వాన్ని నిలుపుకొనుటకు విశ్వనాథంగారు ప్రయత్నిస్తున్నారంటే సరిపోవచ్చు. ఏమైనా అభ్యర్థికొరకు విశ్వనాథంగారు పడుతున్న తంటాలు చూచినప్పుడు ప్రజా పార్టీకి ఏ కొద్దిపాటి భవిష్యత్తైనా వుంటుందని విశ్వసించలేము.

కమ్యూనిస్టుల పోటీ

రాష్ట్రపార్టీ వద్దంటున్నా, తాలూకా పార్టీవారు తప్పక పోటీకి పట్టుదల వహిస్తున్నదని, యిటీవల జరిగిన పార్టీ సమావేశంలో ఎలుగురు పేర్లను సూచిస్తూ, తుదినిర్ణయానికి రాష్ట్రపార్టీకి పంపారని, వారినిర్ణయం ఇంకా తెలియలేదని అంటున్నారు. వీరిలో చిట్రగుంట రైల్వే కార్మిక నాయకుడు సుందరమూర్తిగారొకరట. కాని కాంగ్రెస్‌కు మరొకరి పోటీ ఖాయంగా వున్నపుడు వీరి పోటీ వుండకపోవచ్చు.

కొందరు కాంగ్రెస్‌వాదుల వ్యతిరేకత?

దశరథరామరెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని కొందరు కాంగ్రెసువాదులు వ్యతిరేకిస్తున్నట్లు, వ్యతిరేక అభ్యర్థి ఎవరైనాసరే దానికొరకు నిరీక్షిస్తున్నట్లు ఒక పెద్ద వదంతి.

కాని ఆ అభ్యర్థి నిర్ణయానికి ముందు కాంగ్రెస్ వాదులలో అభిప్రాయ భేదాలున్నమాట వాస్తవమే గాని, యిప్పుడు కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా చేస్తారంటే నమ్మలేము. ఏమైనా దశరథరామిరెడ్డిగారు స్థానిక కాంగ్రెస్ వాదులందరిని సమావేశపరచి, అందరి సహకారంతో వెంటనే ప్రచారం ప్రారంభించడం అవసరం.

కావలికాల్వ ప్రకటన

హైదరాబాదుకుపోయి కావలికాల్వకు ప్రభుత్వంచేత టోకన్ గ్రాంటుచేయించి, తర్వాత దశరథరామరెడ్డిగారిచేత నామినేషన్ వేయించడం బాగుంటుందనుకున్నారు శ్రీ హరిశ్చంద్రారెడ్డి. కాని యీ విషయమై మంత్రివర్గం ఏకగ్రీవంగా నిర్ణయించింది కాబట్టి, తానే ప్రభుత్వం చేత ప్రకటన చేయించగలనని, దానికొరకు ఎవరూ రావలసిన అవసరంలేదని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు చెప్పినందువల్ల హరిశ్చంద్రారెడ్డిగారు విరమించుకున్నారు. ఏమైనా ఎన్నికలోగా కావలికాల్వ ప్రకటనజరిగి, ఆ శుభ సందేశాన్ని మంత్రులే ప్రజల చెవిన వేయగలిగితే ఎంతో బాగుంటుంది. దశరథరామరెడ్డిగారు దీనికొరకు కృషిచేయడం అవసరంగా వుంటుంది.

పోటీ తప్పదు

ప్రస్తుతం వున్న వాతావరణాన్నిబట్టి అభ్యర్థి ఎవరైనా, కాంగ్రెసుకు పోటీ తప్పదనే భావించవచ్చు. అందువల్ల కాంగ్రెస్ తన ప్రచారాన్ని, కృషిని యికనైనా ఆలస్యంలేకుండా ప్రారంభించవలెను.

—మా. వి.

ఏ. సి. రాజీనామా

(మొదటి పేజీతరువాయి)

శ్రీ సుబ్బారెడ్డిగారిని మేము యీవిషయమై అడుగగా పత్రికలో వున్నంత తీవ్ర పరిస్థితి అప్పటలేదని, రాజీనామా యివ్వవలసిందిగా తనకు యిప్పటివరకు ఆదేశమేమీ లేదని, 11 తేది మంత్రివర్గ ఇష్టాగోష్ఠి సమావేశంలోగూడా యీ ప్రసక్తి లేదని వారన్నారు. రాజీనామా యివ్వమని ఆదేశమొచ్చినపుడు ఏమిచేస్తారనే ప్రశ్నకు, పెద్దలతో సంప్రదించి వుచితరీతి వ్యవహరిస్తానని సమాధానమిచ్చారు.

సుబ్బారెడ్డిగారి పోటీవిషయంలో ముఖ్యమంత్రి అంత తీవ్రవైఖరి అవలంబించుటకు కారణం, కేవలం యీ పోటీగాదని, సుబ్బారెడ్డిగారిని తమ మంత్రివర్గ సభ్యులుగా కొనసాగించడం వారికిష్టంలేదని, అవకాశంకొరకు ఎదురుచూస్తుండినారని, సుబ్బారెడ్డిగారే దాని కవకాశం కల్పించారని, దొరికిన సదవకాశాన్ని జారవిడువకుండా, యీ పోటీని అడ్డుపెట్టుకొని, వారిని బయటకు పంపుటకు ప్రయత్నిస్తున్నారని రాజకీయ పరిశీలకుల భావం. ఎవరైనా పలుకుబడిగల పెద్దలు జోక్యం కల్గించుకొని యిరువురిని సమరసపరిస్తే తప్ప యీపరిస్థితిలో మార్పుండదనే భావించవచ్చు. దీని శుభపరిణామానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ గోపాలరెడ్డిగారివంటి పెద్దలు తక్షణంపూనుకోవడం అభిలషణీయం.

మొత్తానికి సుబ్బారెడ్డిగారు రాజీనామాయివ్వక తప్పనిపరిస్థితులే ఏర్పడితే అదివారి దురదృష్టంగాదు. నెల్లూరు అదృష్టహీనతని చెప్పవలసి వుంటుంది. సుబ్బారెడ్డిగారు యిప్పటికైనా తొందరపడకుండా, రేపు హైదరాబాదు చేరుతున్న శ్రీ గోపాలరెడ్డి ప్రభృతులతో సంప్రదించి, సంజీవరెడ్డిగారి జోక్యాన్ని అర్థించి యీక్లిష్టదశనుండి బయటపడుటకు ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాము.

—మా. రా. వ.

ఉత్తమ సాంఘిక నాటకము

అందరు సినిమానటులే!

రేఖా & మురళీ ఆర్ట్సు - మద్రాసువారి

శాంతి నివాసము

అను బహుమతుల నాటకము.

టికెట్లు అమ్మకం 25,000 మాత్రమే

టికెట్లు అమ్మకము ముగింపు

27–5–60 తేది

నాటకము ప్రైజు పోటి

12–6–60 తేది.

నెల్లూరు

వి.ఆర్. కాలేజ మైదానంలో

టికెట్టు వెల రూ. 1–8–0 లు.

25 టికెట్లు పుస్తకము

రూ. 30/- లు మాత్రమే.

ఒకేటికెట్టుపై రెండు అవకాశములు

మొదటి అవకాశము:

"శాంతినివాసము"

నాటకము చూచుట

రెండవ అవకాశము:

బహుమతులు పొందుట.

బహుమతుల వివరములు:-

మిగుల్కొన్న సకలం టికెట్లను ప్యాకెట్టులోవేసి సీలింగ్ చేసి ఒక టికెట్టు ఎత్తి ఆ టికెట్టు కొనివుండిన అదృష్టవంతునకు మొదటి బహుమతిగా రూ. 5000/- లు ఆదేవిధముగా రెండవబహుమతి 2000/- రూపాయలు 3-వ బహుమతులు (2) 1-కి రూ. 500/- లు 4-వ బహుమతులు (5) 1-కి రూ. 100/- లు 5-వ బహుమతులు (10) 1-కి రూ. 50/- లు 6-వ బహుమతులు (20) 1-కి రూ. 25/- లు 7-వ బహుమతులు (25) 1-కి రూ. 10/- లు 8-వ బహుమతులు (50) 1-కి రూ. 5/- మొదలు మొదటి 3 బహుమతులుపొందిన టికెట్లు అమ్మి యేజంట్లు మొదటి బహుమతి రూ. 250/- లు రెండవబహుమతి రూ. 100/- లు మూడవ బహుమతి (2) 1-కి రూ. 25/- లు. ఏజెంట్ల బహుమతులు 3-వ ప్రైజుపాట బహుమతి 114. మొత్తం 117 బహుమతులకు 10,400/- రూపాయలు పంపకము.

ఒకేసారిగా 25 టిక్కెట్లుగల పుస్తకము కొన్నవారికి రిజర్వు కాంప్లిమెంటరీ టిక్కెట్టు పంపబడును.

నాలుగు టికెట్ల పుస్తకము అమ్మిన యేజంట్లకు రిజర్వు కాంప్లిమెంటరీ టిక్కెట్టు పంపబడును.

[illegible] టికెట్టు పుస్తకములు తెప్పించుకొనవలెను.

నటీనటులు

[illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]

వివరములకు:-

యస్. ఆర్. సుధాకరఫండ్-

([illegible])

చిన్నబజారు—నెల్లూరు

రసాయనిక ఎరువుల పంపిణీ

—— 0 ——

నెల్లూరుజిల్లాలో విచారణ సంఘంవారి పర్యటన- రైతుల సూచనలు- ఎరువులు తమ అవసరాలకు చాలడం లేదని విజ్ఞప్తి-ఎక్కువగా సరఫరా చేయగలమని కమిటీవారి హామీ

కేంద్రప్రభుత్వమువారు నియమించిన రసాయనిక ఎరువుల పంపిణీ కమిటీవారు, గత 29 తేది నెల్లూరు విచ్చేసి, ఆనాడు నెల్లూరు బుచ్చిరెడ్డిపాలెములలోను, 30 తేది కోవూరు కావలి ప్రదేశాలను పర్యటించి, ఆయాప్రాంతాల రైతులనుండి ప్రస్తుతం రసాయనిక ఎరువులు ఏవిధంగా పంపకం జరుగుతున్నదీ తెలుసుకొని, ముమ్ముందు సక్రమంగా పంపిణీ అగుటకు తగు సూచనలివ్వవలసినదిగా రైతులను కోరారు.

రసాయనిక ఎరువుల కమిటీ అధ్యక్షులు, కేంద్రప్రభుత్వ వ్యవసాయ కమిషనర్ డాక్టర్ జె. యస్. పటేల్, కమిటీసభ్యులు— కేంద్ర ఆహార వ్యవసాయశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ కె. సి. చెట్టి, కమ్యూనిటీ డెవలప్‌మెంటు శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ వేద ప్రి. చెటి, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖోద్యోగి శ్రీ డి. సి. శర్మ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథ రెడ్డి, వినియోగదారుల ప్రతినిధి శ్రీ ఇ. బాలవీరరాఘవయ్యగారలు నెల్లూరు జిల్లా రైతులతో, సహకారసంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు.

కమిటీ సభ్యులు, రైతు ప్రముఖులు నెల్లూరు కలెక్టరు ఆఫీసులో సమావేశమై చర్చలు జరిపారు. చర్చలలో, ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమితనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, ఆంధ్రసహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ రేబాల దశరథ రామరెడ్డి, నెల్లూరు మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఆత్తివరపు వెంకట్రామ రెడ్డి, కార్యదర్శి శ్రీ శ్రీరామమూర్తి, శాసన సభ్యుడు శ్రీ బస్వారెడ్డి శంకరయ్య, శ్రీయుతులు బొమ్మా శేషురెడ్డి, దువ్వూరు బలరామ రెడ్డి, యర్రంరెడ్డి బాలకృష్ణారెడ్డి, బి. సుబ్రాయులునాయుడు, పెనుబోలు వెంకట్రామరెడ్డి, కాకటి కోదండరామరెడ్డి, వెల్లకూరు రామ చంద్రారెడ్డి, వెంట పోలు శంకరయ్య, ఆంధ్రబోర్‌మిల్ అధికారి శ్రీ గునుపాటి బాలకృష్ణారెడ్డి వగైరాలు పాల్గొన్నారు. జిల్లాకలెక్టరు శ్రీ యం. యం. బేగ్, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వీరభద్రరావు గారలుగూడా సమావేశానికి హాజరయ్యారు.

చర్చలలో పాల్గొన్నవారు రసాయనిక ఎరువుల పంపిణీ గురించి వివిధసూచనలను చేశారు. ప్రస్తుతం రసాయనిక ఎరువుల పంపకం సరిగా లేదనీ, అవసరాలకు రైతులకు అందటంలేదనీ, సరఫరా అయ్యే ఎరువులు రైతుల అవసరాలకు చాలటం లేదనీ, కాబట్టి [illegible] ఎరువులకోటాను [illegible] చేయవలసినదిగా అందరూ కోరారు.

[illegible] ఎక్కువ ధాన్యం [illegible] మాత్రమే విధిస్తే ఎరువుల బ్లాక్ మార్కెట్ నిరోధించబడగలదని శ్రీ బొమ్మా శేషురెడ్డి; ఎరువుల పంపిణీ కేవలం జిల్లా మార్కెటింగ్ ఫెడరేషను ద్వారానేగాక సహకార సంఘాలకుగూడా అప్పగించాలని శ్రీ బస్వారెడ్డి శంకరయ్య; జిల్లా సరిహద్దుల నుండి ఎరువుల రవాణా అరికట్టబడాలని శ్రీ వై. బి. రెడ్డి; ఎరువుల పంపకం యావత్తూ వ్యవసాయశాఖవారే నిర్వహించాలని శ్రీ పెనుబోలు వెంకటరామరెడ్డి; రసాయనిక ఎరువులతో మిశ్రమ ఎరువులు తయారుచేయుటను ఆపివేయాలని శ్రీ బి. సుబ్రాయులు నాయుడు; రైతులకు ఎరువుల అప్పులను ఇచ్చే పద్ధతి మానివేయాలని శ్రీ యం. శంకరయ్యగారలు వివిధసూచనలు చేశారు.

ప్రస్తుతం జరుగుతున్న ఎరువుల పంపక విధానమును, జిల్లా మార్కెటింగ్ ఫెడరేషను కార్యదర్శి శ్రీ శ్రీరామమూర్తి, డైరెక్టరు శ్రీ దువ్వూరు బలరామరెడ్డి వివరించారు.

ఎరువుల పంపిణీ కమిటీవారు 29 తేది సాయంత్రం బుచ్చిరెడ్డిపాలెం వెళ్లారు. అక్కడ రూరల్ బ్యాంకును, ఆ బ్యాంకు ఎరువుల గోడౌనును సందర్శించారు. తర్వాత బుచ్చిరెడ్డిపాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. స్థానిక రైతుప్రముఖులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, శ్రీ మేనకూరు బలరామరెడ్డి, కౌన్సిల్ సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి, శ్రీ డి. యం. కె. రెడ్డి, శ్రీ దొడ్ల లక్ష్మినరసారెడ్డి గారలతో చర్చలు జరిపారు. రైతుల అవసరాలకు సరిపోయేంతగా రసాయనిక ఎరువులను సరఫరా చేయవలసిందిగా శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి; ప్రైవేటు రంగానికి ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి అవకాశమివ్వవలసినదిగా శ్రీ బెజవాడ పాపిరెడ్డి; ఎరువుల పంపకంలో వ్యవసాయశాఖ జాగరూకత వుండాలని శ్రీ డి. యం. కె. రెడ్డి గారలు సూచించారు. స్థానిక రైతులపక్షంగా శ్రీ పాపిరెడ్డి కమిటీవారికి ఒక మెమొరాండం సమర్పించారు.

మరునాడు (30 తేది) ఉదయం కమిటీ సభ్యులు కోవూరు, కావలి సందర్శించి స్థానిక రైతులతో చర్చలు జరిపారు. ఎక్కడ కల్లినా తమకు అదనులో రసాయనిక ఎరువులు సరఫరా కావడంలేదనీ, విరివిగా ఎరువులను సరఫరా చేయించవలసినదిగా ముక్తకంఠంతో రైతులందరూ కమిటీని కోరారు.

రసాయనిక ఎరువుల కమిటీవారు రైతుల ఆందోళనను గమనించామనీ, ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువగా రసాయనిక ఎరువుల సరఫరా అయ్యే అవకాశాలు పరిశీలిస్తామని చెప్పారు. భారతదేశంలో కెల్లాకీ, మద్రాసు ఆంధ్రప్రదేశ్‌లలోనే రైతులు విరివిగా రసాయనిక ఎరువులు వుపయోగిస్తున్నారనీ, ఇతర రాష్ట్రాలలో రసాయనిక ఎరువులకు రైతులు అలవాటు పడలేదనీ, అందువల్లనే పంజాబు, బీహారు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో రసాయనిక ఎరువులు నిల్వ పేరుకుపోయివున్నవని కమిటీవారు చెప్పారు. ఆ రాష్ట్రాల రైతులు ఆ ఎరువులను వుపయోగించనంతమాత్రాన, ఆ రాష్ట్రాలకు ఎరువులు ఇవ్వకుండా వుండటానికి వీలులేదనీ, ఆ రాష్ట్రాల రైతులుకూడా రసాయనిక ఎరువులు ఉపయోగించునట్లు చేయవలసి వుందన్నారు. ఏమైనాసరే

వెంటనే కోటాతో నిమిత్తం లేకుండానే, అదనంగా 8 వేల టన్నుల అమ్మోనియం సల్ఫేట్‌ను ఆంధ్రకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్ర రైతులు సూపర్‌ఫాస్ఫేట్ కోరితే విరివిగా సరఫరా చేయుటకు కమిటీసభ్యులు సుముఖత చూపారు. ధర తగ్గిస్తే సూపర్‌ఫాస్ఫేట్‌ను ఎంతైనా తీసుకుంటామని రైతులు చెప్పారు. ఆ విషయం ఆలోచిస్తామని కమిటీవారు అన్నారు.

ప్రైవేట్‌రంగం ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పేందుకు ముందుకు వస్తే ప్రోత్సాహమిస్తామని కమిటీఅధ్యక్షులు డాక్టర్ జె. ఎస్. పటేల్ హామీయిచ్చారు. కాని సల్ఫేట్ కాంపౌండు ఎరువులు గానివండా, ఫాస్ఫేట్స్, నైట్రేట్స్ ఎరువుల ఫ్యాక్టరీలు వ్యక్తి యాజమాన్యంక్రింద నెలకొల్పుటకు అనుమతించలేకపోతున్నారు. ఇలాంటి ఫ్యాక్టరీలను [illegible] నెలకొల్ప ప్రయత్నిస్తున్నారని చెప్పారు. దేశంలో [illegible] తగా వుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎరువులకోటా 80 వేల టన్నులలో, ఈ ఏడాది 70 వేల టన్నులు సరఫరా అయినవనీ, ఈ మొత్తం ఆంధ్ర రైతాంగం అవసరాలను ఏమాత్రం సరిపోవని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి అన్నారు.

—మా. వి.

శివారాణి పద్యాలు

ఆంధ్రనాయకుల ఆగమనం

ఆంధ్రముఖ్యమంత్రి, అల్లాగే శ్రీ సూర్య
ఆనమయ్యగార్లు హాజరైరి
రాజకీయపథకు రైల్వేనో కార్లోనో,
పర్యటించెద వార్షి వంట్యరెడ్డి.

ఒక్కొక్కరే ఏ. సి. ఒక్కొక్క అల్లారు,
నాక్కు ప్రక్క నాకు లొక్కొక్క
ఆంధ్రశీప్ మినిస్టరాసీనులయ్యారు
తీపుకార్లో పైన టూపులేని

పండ్రొకటర్లు, పందిర్లు తెక్కల
తేలసంఖ్యమించె పూలమాల్లు
నల్లమందు ఘుమ్మ నెల్లూరు హోత్రోత్త
రూపుదాల్చె, జనము కోట్లుబట్ల!

నేను తెలిగిన నాకు నెల్లూరు బుట్టాక
రెట్టినాయకులను నెట్టిగారి
నమ్మి జరుగ లేదు, నమ్మండి నామాట
ఆనమోట్లుదరిస్తే అదొక లెక్క?

చెక్కుతుంటే మనవి చిత్తగిస్తారండి,
ఆదరించుతారు ఆశతోస్తె
ప్రజలకీనాల్లా ప్రత్యక్ష దేవుళ్లు
మంత్రుశేఖర, వెయ్యి మాట లేల;

చెల్లుబడి అనాము పంజీవి
దబ్బంకి పేరు; దేవదీసిపోడు చి
న్నబ్బను ఏ. సీ. రెడ్డికి.
జబ్బుచబట్టాను కలము సాగలవస్తా.

చిన్న చెలుకూరు

చెప్పితంస్తె చిన్నచెలుకూరు వెళ్లాను
శేపటాల్పె, ఏ. సి. చీఫ్‌మినిస్ట్రు
ప్రత్యుతులెందకెంద్రొ ప్రత్యక్షమైనారు
విందుశారగింది వెళ్లినారు.

గుండాలమ్మపాలెం పెళ్లి

పెళ్లికేమబోల, పెళ్లానుకూడూరు
తీపా లేక కారో జ్ఞాపకంల
తరిచినాఁ మెక్కి, తల కాయ లాంపమ్మ్య
పూలకొస్తి కొంత కీకోటి.

వమ్మ తమ్మ మాకు అమ్మయు అక్కాయి
[illegible]
[illegible]
కొట్టపాడుపులావు ఫుధియులాని కేం.

వాకాడు కవిసత్కారం

మూర్ఖ సేవకేర మా బాలక్రిష్ణాని
కవుల నెల్లబిలిచి కాన్కలిచ్చె
అతకష్టమండి ఆకోడ కేపోల
ప్రాప్తికేనిపొత్తు ప్రతిరియంతె.

వాణిమహల్

ప్రథమంగ 'వాణి' ప్రత్యక్షమయ్యింది
కలమకోంటిపొయ్య కాఫీయిచ్చె
అందమైనహాలు! అపురూపదృశ్యాలు;
చక్కపాతిలొస్తే వదిలిపెట్రు.

పెళ్ళిళ్ళు

పెద్దపెద్దకల్ల పెళ్ళిళ్ళమువ్వట్లు
వచ్చె నీకుప్రాప్తము బుచ్చి తింగ,
తీపుతెత్తనూరు తినిపిస్తమికల్ల
విందుతెస్తరాండి ముందుగానె.


Before their Estate Abolishion Tirbunal - Nellore.

O. P. 411 of 50. I. A. 142 of 60.

(1) బాపల్లి సూర్యప్రకాశరావు (2) ఆ. వెంకటరామరావు (3) ఆ. బచ్చయ్య (4) ఆ. రాజగోపాలరావు (5) ఆ. రామకృష్ణరావు ... —పిటిషనర్లు.

సర్కారువారు శిద్ధాగుంట అగ్రహారము నకుగాను యెస్టేట్లరద్దు అక్టుక్రింద ఫైనల్ కాంపెన్‌సేషనుగా డిపాజిట్ చేసియున్న మొత్తం రూ. 18133–30 న. పై. లను తమకు యిప్పించవలెనని కోరుచున్నారు. అట్లు యిచ్చుటవిషయములో యెవరికైనా అభ్యంతరములున్నయెడల పై కోర్టువారి యెదుట 16–6–1960 తేదిన పగలు 10-30 గంటలకు హాజరై తెల్పుకొనేది.

— యజ. పురుషోత్తమరావు-అడ్వకేటు.





పసిరికలు - కామెర్లు
భయపడపనిలేదు
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.



వెంకట్రావుపల్లె పోస్టాఫీసు

ఆత్మకూరుకు ఒక్క మైలులో వుండే యీ పోస్టాఫీసులో యిదివరలో ఒకరి పేరుతో వచ్చిన రూ 5,200 ల డ్రాఫ్టు మరొకరి కివ్వడం, దానిమీద కేసునడుస్తూ, అది తరి ష్కారం గాకుండావుంటే, అలాంటిమోసమే మరొకటి జరిగిందని ఒక బాధ్యతగల వ్యక్తి వ్రాస్తున్నారు.

19—4—60 తేది యస్. పి. రెడ్డి (స్వర్ణా పెంచలురెడ్డి) అనుపతని పేరుతో రిజిష్టరు పోస్టులో ఒక రైల్వేచెక్కు రాగా 23—4—60 తేది ఆ దిఎ వరో ఒక పెంచలురెడ్డికివ్వ బడిందని, ఆ పూటలో యస్. పి. రెడ్డి అనే వ్యక్తియేలేడనీ, తీరా ఆ దినిప్పి చూస్తే ఆ చెక్కు రైల్వేడిపార్టుమెంటుదని, అది నెల్లూరులో చెల్లదని, బొంబయిలో చెల్లు తుందని తెలుసుకున్నారని వ్రాస్తున్నారు.

ఇంత పెద్ద — పొరపాట్లనండి, మోసాల నండి — జరుగుతుండడం యీ దాష్టి మై తే పోస్టల్ శాఖ యీ పోస్టాఫీసు విషయమై తురుకుగా, కఠినంగా, వ్యవహరించడం అవ సరం గదా!

భవన శంకుస్థాపన

దర్శి పంచాయతీ సమితి ఆధ్వర్యాన పింగాయపాలెం, పోతవరం గ్రామాలలో 5 తేది ప్రాథమిక పాఠశాలల భవనాలకు సమితి అధ్యక్షులు శ్రీ రావిపాటి మహానంద గారు శంకుస్థాపనలు జరిపిరి. శ్రమదానం ద్వారా పనులు చేసుకోవలసిందిగా పుద్బో ధిస్తూ, ప్రస్తుతం సమితి అధ్వర్యంలో ఎని మిది స్కూలు బిల్డింగుల పని జరుగుతున్నదని తెల్పిరి. —ఓ. వి.

కోవూరుకు బ్లాకు

కోవూరు తాలూకాకు యిప్పటివరకు ఒక బ్లాకుగూడా యివ్వలేదు. మూడునూ్నా సాక బ్లాకులు గానే వున్నవి. కోవూరు తాలూకా డెల్టా ఏరియా అని నిర్లక్ష్యము చేయుట న్యాయంగాదు. ప్రతి తాలూకాలో ఒకటో రెండో బ్లాకులున్నవి. కొన్ని తాలూకాలలో యీ కార్యక్రమం పూర్తిగా అమలు జరిగి వున్నది. ఈ పరిస్థితిని గమనించి అక్టోబరులో కనీసం ఒక బ్లాకైనా యిప్పించుటకు కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు వాగ్దానం చేసినందుకు, మా ప్రాంత ప్రజల తరపున వారికి కృతజ్ఞత తెల్పుకొంటున్నాము.

—కోడూరు శ్రీ రామమూర్తిరెడ్డి.

నందనవనం యువకమండలి

కొండపిల్లాయికు చెందిన యీ గ్రామంలో 8 తేది యస్. వి. శేషగిరిరావుగారి అధ్యక్షత న జరిగిన సమావేశంలో యువకమండలి స్థాపించబడింది. జనుగుపల్లి ప్రాంత గ్రామ పేరుగా మండలి ఆశయాలను వివరించారు. శ్రీయుతులు పారా వెంకటేశ్వర్లు, స్వర్ణ రమణయ్య, పారా శ్రీనివాసరావు, యస్. వి. సుబ్బారావు, స్వర్ణ వెంకటేశ్వర బాబర ప్రభృతులుఉపన్యసించారు.

మండలికి శ్రీ స్వర్ణ రమణయ్యగారు అధ్య క్షులుగ, పారా వెంకటేశ్వర్లు వి. యస్. కార్యదర్శిగా ఎన్నికోబడ్డారు. —ఓ. వి.

పాఠశాలల వార్షికోత్సవాలు

దొనకొండ

హైస్కూలు వార్షికోత్సవం 4 తేది శ్రీ రావిపాటి మహానంద గారి అధ్యక్షత న జరిగింది. శ్రీ గాడేపల్లి విశ్వేశ్వరరావు గారు శ్రీమతి కృష్ణను గూర్చి వుపన్యసించారు.

సోమవరప్పాడు

ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం యిటీవల జరిగింది. శ్రీ చేవూరు రామచంద్రా రెడ్డిగారు అధ్యక్షత వహించారు. కావలి డిప్టీ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. విశ్వనాథంగారు ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ చిత్రి పటాన్ని ఆవిష్కరించారు. హెడ్మాస్టరు శ్రీ సి. యస్. సుబ్బారావుగారు వందన సమర్పణంచేసిరి. —ఓ. వి.

పోట్లపూడి తారురోడ్డు

దీని ఆధ్వాన్న పు నిర్మాణాన్ని గూర్చి పంచాయితీ వుపాధ్యక్షుడు శ్రీ యం. రమ ణారెడ్డి గారు సుదీర్ఘంగా వ్రాస్తున్నారు. విశేషాధుడు శేనక్కడు ఎందుకండి మన ప్రాతలు?

సూళ్ళూరుపేటకు తపాలు అసౌకర్యము

సూళ్లూరుపేటలో మెయిల్ ఆగనందు వల్ల పట్టణవాసులకేగాకుండ, గ్రామాల వారికిగూడా తీరని పోస్టల్ అసౌకర్యం ఏర్పడింది. ఏరోజు పత్రికలు ఆరోజు అందడంలేదు. జాబులుగూడా సకాలంలో చేరక చాల నష్టం జరుగుతున్నది. మెయిల్ ఆగనందువల్ల పత్రికల అసౌకర్యానికే గాకుండా, తపాల్ యిబ్బందికిగూడా తాలూకావారు గురికావలసి వస్తున్నది. మెయిల్ ఆగేవిషయం ఎట్లాయినా వుండ నివ్వండి, తపాలు మునుపటివలెనే అందునట్లు తగిన్యాయ్యమైన ఏర్పాటు చేయవలసిందిగా పోస్టల్ శాఖవారిని కోరుతున్నాము.

కోడవారు బస్సులు

ప్రయాణీకులను యిబ్బందులపాలు చేస్తు న్నవి. ట్రిప్పులు, టైములు క్రమబద్ధతవేగాని, సీనర్ల, వర్కర్ల స్వాధీనంగాదు. అబందర స్థితిని పరిశీలించుమని మిత్రులుగా, హితులుగా ఎన్నోసార్లు చెప్పాము. కాని ప్రయోజనం కనబడలేదు. ప్రయాణీకులను ఎన్నికోబాలు బాధపడమంటారు? ఇకనైనా యీ పరిస్థితిని పరిశీలిస్తారా చేయండి, లేకపోతే వున్నబాధి కార్ల దృష్టికి తీసుకపోవలసి వస్తుంది.

—ఒక ప్రయాణీకుడు.

పడమర గంగవరం అగ్నిప్రమాదం

దర్శి తాలూకా పడమర గంగవరంలో 32 కొంపలుకాలి కాలిపోయి షుమారు 15 వేలు నష్టం జరిగింది. ఆగ్రామవాసులు కొంత ఆదుకొంటున్నా, సర్కారుకూడా చేయూ ప్రభుత్వాన్ని ఆగ్రామస్తులు కోరుతున్నారు. —ఓ. వి.

పుల్లాయపల్లె కల్లు

బిల్లుపల్లె, కొత్తపల్లె నీరా సైనన్ను ఫలితంగా, మా గ్రామంలో కల్లు బహిరంగంగా అమ్మబడుతున్నది. సీతారాంపురంలోవలెనే మా గ్రామంలోగూడా దీన్ని అరికట్టవలసిం దిగా కోరుతున్నాము.

కాకినాడ డి. ము. కోర్టులో

O. S. 50 of 1957. E. P. 10 of 1958.

మైలవరపు వెంకటరమణమూర్తి —వాది.

(1) వట్టి నూకయ్య (2) పేరేప గంగాధరం, తుని ... —ప్రతివాదులు.

వాది తన డిక్రీబాకీనిగాను 1.వప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 3-6-60 తేదిన పగలు 11 గం॥కు పై కోర్టు వారియెదుట యేలము వేయబడును.

— షెడ్యూల్లు —

(1) తూర్పు గోదావరిజిల్లా, తుని సబు రిజి స్ట్రారులో చేరిన సూరవరం అన్నవరం గ్రామం తాలూకు నె. 4 రు జమీందారీ జిరాయితీ మెరక యం 6-00 ట్లులో ⅓ వంతు యం 3-00 ట్లకు హద్దులు:- [తూ] ముదుంబవారియినాం [ద] డిటో [ప] అవసరాల రామానుజా చార్యులువారి పర్వీనుయినాం [వు] పిట్టమళ్ల నూకన్న యినాం.

(2) డిటో కోటమానుగర్వు ఆనే జమీం దారీ జిరాయతీ యం 6-00 ట్లులో ½ వంతు యం 3-00 ట్లు మొత్తం భూమికి హద్దులు:- [తూ] పీక్కపుంత [ద] మద్దాల వెంకన్నగారి యినాం [ప] ముదుంబవారి యినాం [వు] డిటో. సదరు హద్దులమధ్యస్థమైన భూములు, యిందలి నానాజాతి ఫలవృక్షములు.

(3) తూర్పుగోదావరిజిల్లా, తుని సబు రిజి స్ట్రారులో చేరిన తుని పేరవరం గ్రామములో రాజావారివీధిలో వుత్తరశ్రేణినియున్న మేడ లోగిలి ఖాళీని వేశనస్థలంకు హద్దులు:- పంచా యతీ బోర్డువారి ఆసిస్మెంటు నె 208 రు డోరు నె 562 రులో 1/3 వంతు మొత్తం యింటికి హద్దులు:- [తూ] గుంటా నరసింహమూర్తి గారి యిల్లు [ద] రాజవీధి [ప] పేరూరి సూరన్నయిల్లు [వు] తిరుమలవీధి నూకరాజు వసైరాల స్థలం. [తూ—ప] 14 గ॥ [వు—ద] 26 గ॥ సదరు హద్దులమధ్యస్థమైన మేడలోగిలి ఖాళీని వేశన స్థలం, అందలి నానావిధ ఫల వృక్షములు సహా.

పర్యారుపాట 1.వప్రతి రూ. 2000/- లు.
,, 2.వప్రతి రూ. 3000/- లు.
,, 3.వప్రతి రూ. 2500/- లు.

—మాంధాత చిట్టెన్న—వాదిఅడ్వకేటు.

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 92 of 1960.

కేసర పేరయ్య —వాది.

మాదిరెడ్డి కొండయ్య —ప్రతివాది.

ప్రతివాది - మాదిరెడ్డి కొండయ్య, పెద్ద సుబ్బారెడ్డి కుమారుడు, కాపువృత్తాదు, దక్షిణంపల్లె - పొదిలి తా॥ - నెల్లూరుజిల్లా అనునతనికి:- వాది దావా ప్రోనోట్లపై బాకీ రూ. 254—4—0 లు నీవల్ల రాబట్టుకొను నిమి త్తము 31—5—60 తేది పగలు 10 గం॥కు పై కోర్టుకుహాజరై ఆక్షేపణలున్న తెల్పుకొనేది.

—ఏ సీతారామయ్య - అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 359 of 53. I. A. 19 of 60.

ఘంటసాల సీతారామయ్య —పిటీషనరు.

(1) అన్నంగి బలరామయ్య, పాక్ - సైదా పురం. - రాపూరు తా॥ —రెస్పాండెంట్లు.

1.లో రెస్పాండెంటుకు నోటీసు:- యీ పెంబకు పిటీషనరు ఫర్నల్ డిక్రీ చాప్పించ మని దాఖలు చేసుకున్న పిటీషను 1.లో రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తంగా 27-5-60 తేదికి వాయిదా వేయబడియున్నది. కనుక ఆక్షేపణలు తెల్పుకొనేది.

—జి వి. సుబ్రహ్మణ్యం, పిటీషనరు అడ్వకేటు.

Wanted
FOR
NELLORE MUNICIPALITY
* * *

Applications are invited till 20-5-60 from qualified candidates for the following posts in this Municipality. Scales of pay and allowances will be according to rates applicable to Municipalities. Application forms can be had on payment of Rs. 1/- into Municipal Treasury.

(1) One Electrical Superintendent.
(2) One Electrician for water works pumping station.
(3) One water works pipe-line-fitter.
(4) One Compounder for Ayurvedic dispensary.
(5) One Male-Nursing orderly for Ayurvedic dispensary.
(6) One Telugu Pandit.

—K. L. KANTHA RAO,
Commissioner.


రోహిణికార్తె అదునకు
టి. కె. యమ్. 6
వరివిత్తనములు
★★★
తెల్లకేసరి అదునకు కావలసిన కేటు రకము స్వచ్ఛమైన T. K. M. 6 వరివిత్తనములు యీ దిగువ అడ్రసు లలో దొరుకును.
పెళ్ళకూరు సుందరరామరెడ్డి,
బోర్డువారిపాలెం, కోవూరు తా॥ | 204, బృందావనం. నెల్లూరు.

ఎరువులు వేలం నోటీసు

***

1959—60 సంవత్సరములో క్రిష్టాపట్నం, నరుకూరు డిపోలలో తయారుచేయబడిన షుమారు 2,61,383 ఘనఅడుగుల విస్తీర్ణము గల యెరువును 500 ఘనఅడుగులుగల లాటుగా విభజించి 24—5—60 తేది మంగళ వారము ఉదయం 9 గం॥ నుండి మునిసిపల్ ఆఫీసుయొద్ద బహిరంగముగా యేలము వేయ బడును. లాటు 1.కి రూ. 5/- లు ధరావతు చెల్లించి పాట పాడవలయును. యేలము షర తులను మునిసిపల్ ఆఫీసు పనిచేయుకాల ములో తెలిసికొనవచ్చును.

—కె. యల్. కాంతారావు,
మున్సిపల్ కమీషనరు.



*** ఇతర జిల్లాలు ***

(3-వ పేజీ కొరవ)

విజయవాడ నీటి ఎద్దడి నివారణకు చర్యలు

విజయవాడ నగరం నీటిఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యలను మున్సిపల్ పరిపాలనా శాఖామాత్యులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇటీవల విజయవాడవచ్చి, తనిఖీచేశారు. నీటిసరఫరా సరిగాలేని పల్లపు ప్రాంతాలలో చేతిపంపులు, మోటార్లు వుంచుకోనివ్వాలన్న పౌరుల ప్రతినిధివర్గంచేసిన అభ్యర్థనను మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తోసిపుచ్చారు. అందరు వాటినిలీని చేయాలని మంత్రికోరారు. ఇప్పటికి 4 మోటార్లు, 228 చేతిపంపులు నిద గొట్టించి చేసినట్లు స్పెషలాఫీసరు వెల్లడించారు. పట్టణాన్ని శాలుగుభోన్లుగా విభజించి ఒక్కొక్క సూపర్వయిజరుకు అప్పగించి మోటార్లు వగైరా వాడకాన్ని కనిపెట్టి వుండేలాగున ఆదేశించాలని స్పెశ్యలాఫీసర్కి సూచించారు. తమ కర్తవ్యపాలనలో విఫలులైన వుద్యోగులపై కఠినచర్యలు తీసుకోవాలనిసలహా యిచ్చారు. నీటిఎద్దడి నివారణకు యీ చర్యలు చాలవని తమ వుద్దేశ్యమనీ, ఒకవేళ చాలకపోతే ముందు సంగతి గురించి ఆలోచిస్తామని మంత్రిగారుచెప్పారు.

విజయనగరం జిల్లా నిర్మాణావశ్యకత

విజయనగరం, భీమునిపట్నం, చీపురుపల్లి, శృంగవరపుకోట, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం తాలూకాలతోకూడిన "విజయనగరం" జిల్లా నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే పూనుకోవలసిందిగా వేగిరంగా కోరుతూ గత వారం విశాఖజిల్లా రాజకీయ మహాసభ తీర్మానించింది.

పొట్టి శ్రీరాములు భవనం ప్రభుత్వ స్వాధీనం

అమరజీవి పొట్టి శ్రీ రాములు గారు రాష్ట్రావతరణకోసం ఆ మరణదీక్ష బూనిన ప్పుడు మైలాపూరులో వారు నివసించిన భవనమును, ఆంధ్రప్రభుత్వం ఏర్పరచిన ట్రస్టీ బోర్డు స్వాధీనం చేసుకున్నారు. పొట్టి శ్రీరాములుగారి స్మృతి చిహ్నంగా ఆంధ్రప్రభుత్వం యీ భవనమునుకొన్నది. ఈ భవనంలో పొట్టి శ్రీరాములుగారి విగ్రహాన్ని శ్రీ తెన్నేటి విశ్వనాధం ఆవిష్కరించారు. ఈ భవనంలోని ఒక భాగాన్ని ఉచిత పఠన మందిరానికి, లైబ్రరీకి కేటాయించారు.

మంచినీటి సరఫరాకు గుంటూరుజిల్లాకు 3 లక్షలు

నీటి ఎద్దడికి గురైన గుంటూరుజిల్లాలోని గ్రామాలకు, మంచినీటివసతి కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 3 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధివల్ల లాభపడే గ్రామాలుకూడా తమకు ప్రభుత్వమిచ్చిన వి—లోవంతి సమానమైన మొత్తాన్ని భరించవలసివుంటుంది. తమవంతువాటా చెల్లించడానికి ప్రజలు సిద్ధంగావున్నట్లు వివిధ గ్రామాలనుండి దరఖాస్తులు అందినవని గుంటూరుజిల్లా కలెక్టర్ అధ్యక్షులు చెప్పారు.

మచిలీపట్నంలో ఉచిత నేత్రచికిత్స

గత 6 తేదినుండి ప్రభుత్వం ఒక నెల రోజులపాటు మచిలీపట్నంలో నేత్రచికిత్సాశిబిరం నిర్వహిస్తున్నది. దాదాపు 300 మంది వరకు కంటిరోగులను చేర్చుకున్నారు. ఆక్కడ అన్నిరకాల ఆపరేషన్లు చేయబడుచున్నవి. శిబిరంలో చేర్చుకున్న రోగులకు ప్రభుత్వఖర్చుతో తిండి పెడుతున్నారు.

తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగులోనే జరపడానికి తిరుపతి పురపాలక సంఘం నిర్ణయించింది.

బొబ్బిలివద్ద అగ్నిప్రమాదం 11 మంది మరణం

బొబ్బిలి తాలూకా పక్కిగ్రామంలో యీ నెల 2 తేది ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంవలన మొత్తం 11మందికి ప్రాణనష్టం, దాదాపు 250 యిళ్లు, 50 పశువుల కొట్టాలు, ధాన్యంకొట్లు దగ్ధమైపోయాయి. మొత్తం రు. 3 లక్షల ఆస్తి నష్టం వుంటుందని అంచనా.

కొంతకాలంగా యింతటి దారుణమైన అగ్నిప్రమాదం జరిగివుండలేదు. మరణించిన వారిలో తండ్రి యిద్దరుకుమారులు వున్నారు. ఆరునెలల శిశువుతోసహా ఒక తల్లి మరణించింది. వివిధకుటుంబాలలో ఇరువురు మగవారు, ఒకస్త్రీ, ముగ్గురు పిల్లలు మరణించారు. ఇంకా 8 మంది ప్రమాద పరిస్థితిలో వున్నారట.

మొయిళ్లచెర్వులో పోలీస్ కాల్పులు

కడపజిల్లా గంగిరెడ్డిపల్లి సమీపంలోవున్న మొయిళ్ళచెర్వు గ్రామంలో, రెండుముఠాల మధ్య కొట్లాటను ఆపేందుకు, పోలీసు కాల్పులు సాగించవలసివచ్చింది. కాల్పులలో ఇద్దరుచనిపోయారు. కొందరికి గాయాలు తగిలాయి. ఆయిరువురు మృతిచెందినది కాల్పులవల్లనా లేక కొట్లాటవల్లనా తెలియడంలేదు. కడపజిల్లా మేజస్ట్రేట్, పోలీసు సూపరింటెండెంటు సాయుధ పోలీసుతో ఆ గ్రామానికివెళ్ళి, పరిస్థితిని అదుపులో తెచ్చేందుకు చాలకృషి చేయవలసివచ్చిందట. పరిస్థితి సర్దుబాటైంది. ఈ కొట్లాట కారణాలుగూడ తెలియడంలేదు.

పంచాంగం

వృష్టి

వైశాఖ బహుళమున దీశవ్యాప్తముగ అధిక వృష్టి. ఇతరత్రా ఖండవృష్టి. అమావాస్య ప్రాంతమున వాయువుతోకవృష్టి కలిగి నష్టముండును.

కృత్తిక కార్తె

మే నెల 10 తేదీ రాత్రి గం. 10-30 నిమిషములకు కృత్తికకార్తె.

కర్తరీ

మే నెల 7 తేది మొదలు 28 తేదివరకు వాస్తుకర్తరీ, గృహనిర్మాణ, గృహప్రవేశములు చేయరాదు.

శుక్రమౌఢ్యము

మే నెల 17 తేది వైశాఖ బహుళ చవితి మంగళవారం మొదలు జూలై నెల 27 తేది శ్రావణశుద్ధ చవితి బుధవారం వరకు శుక్రమౌఢ్యము. ఇందు మంగళకర శుభకార్యములు చేయరాదు.

మేనెల తిధులు

14 శని	చవితి	రా	2-00 గం.వ.
15 ఆది	పంచమి	రా	11-30 గం.వ.
16 సోమ	షష్ఠి	రా	9-12 గం.వ.
17 మంగళ	సప్తమి	రా	7-10 గం.వ.
18 బుధ	అష్టమి	సా	5-20 గం.వ.
19 గురు	నవమి	మ	3-50 గం.వ.
20 శుక్ర	దశమి	మ	2-42 గం.వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 191 of 55. E. P. 47 of 59.

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ —పిటిషనరు.
గట్టుపల్లి వెంకటసుబ్బారావు—రెస్పాండెంటు.

యీ డిక్రీ బాకీకిగా రెస్పాండెంటు తా॥ షెడ్యూలు దాఖలా ఆస్తిని 30-5-60 తేదిన పై కోర్టువద్ద యేలము వేయబడును. ఆరంభ పాట మునిసిపల్ పన్నుబాకీ రూ. 198-77 నయాపైసలకు లోబడి రూ. 3800/- లు.

షెడ్యూలు:- నెల్లూరు టవును బృందావనం 15-వ వార్డులోని 40 అంకణముల ఖాళీ స్థలం - హద్దులు:- [తూ] అంబటి చిన్నయ్య యిల్లు [ద] కోదండరామిరెడ్డియిల్లు [ప] రోడ్డు [ఉ] రెడ్డివారి సుబ్బమ్మ యిల్లు.

—మేనకూరు ఆదిశేషారెడ్డి, పిటిషనరు అడ్వకేటు.

గూడూరు డి. ము. కోర్టులో

N. D. M. C. S. C. 750 of 55.

E. P. No. 209 of 1959.

శేట్ జవాహర్మల్ గణేశమల్ అండ్ కో., రజిస్టర్డు by its మేనేజింగ్ పార్ట్నర్ కుమల్‌చంద —వాది.
బుర్రా సుబ్రహ్మణ్యంశెట్టి —ప్రతివాది.

యీ నెంబరు డిక్రీ మొత్తం వగైరాల రాబట్టు కొరకులందులకు గాను ప్రతివాది తా॥ షెడ్యూలు దాఖలా ఆస్తులను 13-6-1960 తేదీ పగలు 11 గం॥కు పై కోర్టువద్ద బహిరంగముగా యేలము వేయబడును.

— షెడ్యూలు —

నె. రి. డి. గూడూరు స. రి. డి. లో చేరిన గూడూరు తా॥ గూడూరు 4 వార్డులో ప్రతివాదికి హక్కు అనుభవంగల యింటి నెంబర్లు 276, 277 గల పెంకుటియిండ్లు వగైరాలకు హద్దుల వివరములు:- [తూ] యిందుకూరు వెంకటరెడ్డి ప్రహరీగోడ [ద] పెళ్లేటి కమలమ్మ యిల్లు—సందువీధి [ప] రోడ్డు [ఉ] సందువీధి యీ హద్దులలోయుండు పెంకుటిండ్లు రెండు, పుమారు 21 అంకణములు. యిందుకు పంబంధించిన మండువా—పెరడు కాలీజాగా పుమారు 12 అంకణములు, తలుపులు, ద్వారబంధములు, గూడూరుమునిసిపాలిటీ వారికి ప్రతివాది చెల్లించవలసిన యింటిపన్ను రూ. 61—88 నయాపైసలకు లోబడి సుమారు విలువ రూ. 3000/- లు.

—సి. రామారావు - అడ్వకేటు.

సూపర్వైజర్ కావాలి

గూడూరు భూమితనఖా బ్యాంకిలో సూపర్వైజరుగా పనిచేయుటకు, సూపర్వైజరు పరీక్ష పాసై, కో-ఆపరేటివ్ సూపర్వైజరు ట్రయినింగు పూర్తిచేసిన అభ్యర్థి కావలయును. జీతము రూ. 50/- (30-3-60 స్కేలులో) యున్ను, స్పెషల్ ఎలవెన్సు అలవెన్సు రూ. 25/- లు, ప్రభుత్వము గవర్నమెంటు చట్టప్రకారము యివ్వబడును. సెలక్టు కాబడిన అభ్యర్థి రిజిస్ట్రారు సర్క్యులరు ప్రకారము రూ. 500/- లు రొఖముగాను, 1000/- రూపాయలు ఫైడాలిటీ గ్యారంటీ బాండున్ను, జామీను యివ్వవలయును. దరఖాస్తులు 15-6-60 తేది లోపల పంపుకోవలయును.

—పెనుబోలు వెంకటరామారెడ్డి. ప్రెసిడెంటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 322 of 1959 O. S. 199 of 1956

బత్తుల వరదింహం వగైరా —వాద్లు.
పసుపులేటి సుబ్బమ్మ వగైరా—ప్రతివాద్లు.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాది తాలూకు స్థిరాస్తిని 20-6-60 తేదిన పగలు 10 గంటల నుండి యీ కోర్టుయెదుట బహిరంగముగా వేలము వేయబడును.

షెడ్యూలు

నెల్లూరు రి. డి. యిలాకా కావలిగ్రామం 1వ బిట్ కావలి పంచాయితీబోర్డు 8 వార్డులో ఆమంచర్లవారి తోటలో నెం. 145 కు పట్టా కొరుమెట్ల సర్వే నెం. 1031-B కు యె. 5-11 సెంట్లలో ప్రతివాదికి హక్కు అనుభవంగల యిల్లు ఖాళీ స్థలముకు హద్దులు:-[తూ] మారిశెట్టి కామయ్య స్థలం. [ద] కలికి మల్లారెడ్డి తాలూకు గనిప్రదేశం. [ప] రోడ్డు వెంకట్రామిరెడ్డిగారి భూమి. [ఉ] వీధి. యీ హద్దులలోని సుమారు యెం. 3½ సెంట్లుగల 19 అంకణముల స్థలమున్ను యీ స్థలంలో కట్టించిన సుమారు 8 అంకణముల పెంకుటిల్లు కట్టుబడి యిల్లున్ను యీ యిండ్లకు అమర్చిన తలుపులు, ద్వారబంధములు, దూలములు వగైరా యావద్ధక్షిణన్ను. స. పాట రూ. 2000/-.

—టి. రామమూర్తి, వాద్లుఅడ్వకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

స్మాలు కే. 515/1959 రు.

కరిమి కోటయ్య ... —వాది.
శ్రీరాములు అంకయ్య —ప్రతివాది.

ప్రతివాది అ నెరవేరికి:- వాది ప్రాంసరి నోటుకుగాను రు. 135—00 న.పై.లు రాబట్టు కొనుటకు దీమాద దావాదాఖలు చేసినాడు. ఆకేసు విచారణ 29-5-60 తేదీన పగలు 10 గంటలకు యీ కోర్టువారిచేత తెల్చుకోవలెను.

—యస్. యం. గౌస - వాదిఅడ్వకేటు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 లు.
బ్రాంచి:- 7, సాంబగణాలోయిల తూర్పువీధి - కుంభకోణం.
అన్ని మందులషాపులలోను దొరకును

Edited Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.